ఫుట్‌పాత్ నిర్మాణ పనుల పరిశీలన

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని అశోక్ నగర్ చౌరస్తా నుండి అశోక్ నగర్ బ్రిడ్జి వరకు ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న ఫుట్‌పాత్ పనులను మంగళవారం కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌తో కలిసి పరిశీలించారు. ఫుట్ పాత్ నిర్మాణం పనులను త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫుట్ పాత్ నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని, ఫుట్ పాత్ నిర్మాణంతో పాటు అశోక్ నగర్ సర్కిల్ మధ్యలో ఉన్న చిన్న పార్క్ స్థలం సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు దామోదర్, శ్రీకాంత్, ఆకుల సురేందర్, ధోనేటి సత్యం, జ్ఞానేశ్వర్, రవీందర్ గౌడ్, ఆనంద్ రావు, స్థానికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

హైదరాబాద్

బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

కార్మికుల గొంతుక నవతెలంగాణ పత్రిక

- స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలో కార్మికులు తమ సమస్యలను ఎత్తిచూపడానికి వారి గొంతుకగా నవ తెలంగాణ దినపత్రిక నిలుస్తుందని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ అన్నారు. మంగళవారం ముషీరాబాద్ నవ తెలంగాణ ప్రత్యేక క్యాలెండర్‌ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో సేవ చేసే గుణంతో ముందుకు వచ్చిన మాలాంటి వారిని ప్రజలకు పరిచయం చేస్తూ సమాజంలో జరుగుతున్న ప్రతి సమస్యను వెలికి తీస్తున్న పత్రిక నవ తెలంగాణ అన్నారు. ఇటువంటి పత్రికలు ఉన్నాయి కాబట్టే ప్రజాసేవ చేయడంలో రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తున్నామని కార్మికుల సమస్యలు అనాథలు అభాగ్యుల సమస్యలు పరిష్కరిం చడంలో ఎనలేని సహకారం అందిస్తున్న నవతెలంగాణ పత్రిక సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'అవినీతి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు'



- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అవినీతి అధికారుల వల్ల అబ్కారి శాఖకే కాదు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, అబ్కారీ శాఖ ప్రతిష్టను అభాసుపాలు చేస్తున్న అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్ కేఏబీ. శాస్త్రి, ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఒమర్ అలీ అనే అధికారులు ఏండ్లకు, ఏండ్లుగా ఒకే చోట పని చేస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ఉద్యోగుల సీనియారిటీ, ప్రమోషన్ల విషయాల్లో అవకతవకలకు పాల్పడ్డారని, వీరిద్దరూ అబ్కారీ శాఖకు పట్టిన చీడపురుగులని ఆరోపించారు. జాయింట్ కమిషనర్‌గా ఉన్న శాస్త్రికి హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. శాస్త్రి దగ్గరకు వచ్చే ప్రతి ఫైల్‌కు రూ.60 వేల నుంచి ఒక లక్ష వరకు వసూలు చేస్తున్న ఘనుడని, హైదరాబాద్‌లో ఎన్నో రూపాల్లో లంచాలు తీసుకుంటూ అమెరికాలో ఆస్తులు కూడ బెట్టుకుంటున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయన్నారు. అడిషనల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అజయ్‌రావుకు హైదరాబాద్ డీసీ ఇన్‌చార్జి ఇస్తే అతనిని తప్పించి శాస్త్రికి ఇవ్వడటంలో మతలబేంటని ప్రశ్నించారు. ఒమర్ అలీ విషయానికొస్తే ఆయనకు ఎక్కడ పోస్టింగ్ ఇచ్చిన 20 ఏండ్లుగా హైదారాబాద్ డీసీ ఆఫీస్‌లోనే విధులు నిర్వహించి అక్రమంగా కమిషనర్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా వచ్చి తిష్ట వేశారన్నారు. కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం జిల్లా క్యాడర్‌లో పని చేసే వారికి హెచ్ఓడికి వెళ్లే అవకాశం లేనప్పటికీ ఒమర్ అలీకి మాత్రమే ఎందుకు సడలింపు ఇచ్చారో విచారణ జరపాలన్నారు. వనపర్తి ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ కుమార్ సర్వీస్ రిజిష్టర్‌లో పుట్టిన తేదీ మార్చారని, తాము ఫిర్యాదు చేస్తే స్పందించిన ప్రభుత్వం అతడిని సస్పెండ్ చేసిందని, దానికి అసలు కారకుడైన ఒమర్ అలీపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. మహబూబ్‌నగర్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయభాస్కర్ రెడ్డికి మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఇంచార్జి బాధ్యతలు ఇచ్చారని, ఎంతో మంది అధికారులు ఉన్నప్పటికి ఒక్కరికే మూడు ఇవ్వడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. శాస్త్రి, ఒమర్ అలీ ఇద్దరు తమ కమ్యూనిటీ వారికి లంచంగా డబ్బులిచ్చిన వారికి మాత్రమే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారని, కావాలంటే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అవినీతి అధికారుల వల్ల ఎక్సైజ్ శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి చీడపురుగులను ఉపేక్షించవద్దని, చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సలహాదారులు బడేసాబ్, బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, గాలిగల్ల సాయిబాబా, గౌతమ్ శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదివాసీ సమూహాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌర సమాజానిది'

- ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్, ప్రొఫెసర్ జి.హరగోపాల్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆదివాసీ సమూహాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉందని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్, ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్‌లో ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని, ప్రమాదంలో బస్టర్ ఆదివాసీ ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ఆది వాసీ ప్రజల పరిరక్షణకు పని చేస్తున్న 'మూలవాసీ బచావో మంచ్'పై నిషేధం ఎత్తివేయాలని, ప్రజల విస్తాపనకు కారణం అవుతున్న సైనిక శిక్షణ కేంద్రాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 12న జరిగిన అబూజ్ మడ్ ఎన్‌కౌంటర్ ఒక బూటకమన్నారు. ఆదివాసీలు నివసిస్తున్న అడవుల్లోని ఖనిజాలను నేరుగా ప్రభుత్వాలే కార్పొరేట్లకు అప్పగిస్తున్నాయని విమర్శించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో రెండవ సారి బీజేపీ గెలవడంతో అక్కడ చాలా మార్పులు, అక్రమాలు జరుగుతున్నాయని, మణిపూర్ లో జరుగుతున్న ఆకృత్యాలు నేటికీ ఆగడం లేదని, ఇంతా దారుణాలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతాల్లో 1996 పేసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలపై జరుగుతున్న అణచివేత రోజు రోజుకు ఎక్కువైందని, అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసీలను సమాజం, ప్రభుత్వాలు కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వేదిక కన్వీనర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, శ్రామిక స్పందన కార్యదర్శి జి.అనురాధ, ఐఎఫ్‌టీయు షేక్ షావలి, ఎన్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలతో కూడిన పత్రిక నవతెలంగాణ

- దీక్ష స్కూల్ డైరెక్టర్ గోవిందరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

మానవీయ విలువలతో కూడిన పత్రిక నవతెలంగాణ పత్రిక అని దీక్ష స్కూల్స్ డైరెక్టర్ గోవిందరావు అన్నారు. మంగళవారం ముషీ రాబాద్ నవతెలంగాణ ప్రత్యేక క్యాలెండర్‌ను స్కూల్ విద్యార్థులతో కలిసి డైరెక్టర్ గోవింద రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న విలేకరి చినుముల శేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో మంచి చెడును ఒకే కోణంలో చూస్తూ మానవీయ విలువలతో కూడిన వార్తలను సేకరిస్తూ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ అని కొనియాడారు. ఇటువంటి పత్రికలు ఉన్నందువలన సమాజంలో ప్రజలు తమ గొంతును ఎత్తి చూపుతున్నారని ఇదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ దినపత్రికకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి



- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలని జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కాశీం అన్నారు. ఎస్సీ వర్గీకరణ-సుప్రీంకోర్టు తీర్పు-అమలు అంశంపై పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్య వర్గం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో షోయబ్ హాల్ నందు పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్‌కి ముఖ్య వక్తలుగా జస్టిస్ చంద్రకుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, పీఓడబ్ల్యు జాతీయ కాంగ్రెస్ సంధ్య, రైతు స్వరాజ వేదిక కనగంటి రవి హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అంశంపై పాలకవర్గాలు రెండు ప్రధానమైన సమూహాల మధ్య వైరుధ్యాన్ని పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ముసాయిదాను ప్రవేశపెట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదంతో పార్లమెంటులో చట్టం చేసి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ జనాభా దామాషా ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ముక్తకంఠంతో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దానికి ముందుగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ముసాయిదా తీర్మానం చేసి ఉద్యోగ నోటిఫికేషన్ లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, పీడీఎస్‌యూ విజృంభణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద నవీన్, రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్, సందీప్, కంచర్ల శీను, ఝాన్సీ, ఆసిఫ్, సుష్మంత్, రఫీ, నవీన్ వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షనర్ల డైరీ-2025 ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ ట్రెజరీస్ డైరెక్టర్ కేఎస్ఆర్ మూర్తి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే సంవత్సరం పీఆర్సీ సంవత్సరమని, ఈ సంవత్సరం కరువు భత్యం వాయిదా లన్ని ఆశాభావం వ్యక్త పరచారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏ రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ఎంవి.నర్సింగ రావు, ఆర్థిక కార్యదర్శి నర్సయ్య, ఉపాధ్యక్షులు దేశపాండే, అబ్రహం, హైదరాబాద్ జిల్లా సంఘ కార్యదర్శి సూర్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాల మల్లేష్, రాష్ట్ర కార్యదర్శులు అంజయ్య, యాదయ్య, ఆనందగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

- వినతులు స్వీకరించిన ఏకసభ్య కమిషన్
- షెడ్యూల్ కుల సంఘాల నుంచి 31 దరఖాస్తులు స్వీకరణ
- ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం బహిరంగ విచారణ నిర్వహించి వివిధ ఎస్సీ కులాల నుండి వినతులను స్వీకరించేడం జరు గిందని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణపై వివరణత్మక అధ్యయనం కోసం హైదరాబాద్ పరిధిలో బహి రంగ విచారణ నిర్వహించి వర్గీకరణపై వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తార్ మాట్లాడుతూ షెడ్యూల్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 31 వినతులు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరి త్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేయడం కోసం ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందించడం జరుగుతుందన్నా రు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఎస్సీ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తార్‌కి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీధర్, అడి షనల్ కలెక్టర్ ముకుందరెడ్డి, డీఆర్ఓ వెంకటా చారి, ఆర్‌డీఓ రామకృష్ణ, సోషల్ వెల్ఫేర్ ఇన్ చార్జ్ డీడీ ఆర్. కోటజీ, డీడీ బీసీ వెల్ఫేర్ ఆశన్న, సంబంధిత శాఖ అధికారులు, వివిధ ఎస్సీ సంఘాల నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగులందరినీ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో పని చేస్తున్నటు వంటి అన్ని విభాగాలు డీపీఓ స్టాఫ్, సిస్టం ఎనాలసిస్ట్, టెక్నికల్ పర్సన్స్, అకౌంటెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఎపీఓ, పీటీఐలు, సీ.ఆర్పి.లు, ఎం.ఐ.ఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్స్, డీ.ఎల్.ఎమ్టీ లు ఐ.ఇ.ఆర్పీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని టీఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి మంగళవారం గన్ ఫౌండ్రీలోని డీఈ వో ఆఫీస్ ముందున్న అలియా కళాశాల ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో 8వ రోజు నిరవధిక సమ్మె శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష వివిధ విభాగాల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అని తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. సమగ్ర శిక్ష కుటుంబంలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ నోటిఫికేషన్ ద్వారా మెరిట్ కం రోస్టర్ పాయింట్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిలో ఇంటర్వ్యూ మెథడ్‌లో అపాయింట్ అయ్యారని తెలిపారు. గత 20 ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో మా బతుకులు సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయా లని ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన గురించి పట్టించుకోలేదన్నారు. ఎన్నోసార్లు వినతి పత్రాలు ద్వారా గుర్తు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న కూడా మాకు ఇప్పటి వరకు నెరవేర్చలేకపోవడంతో నిరవధిక సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలో విలీనం చేసి ఈ అసెంబ్లీ సమావేశాలలోనే రెగ్యులరైజ్ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వీ.రవీందర్, ఎన్ఐఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, సీఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు సహదేవ్, జాక్ వైస్ ప్రెసిడెంట్ చందు, జానకిరామ్, కార్యదర్శి సత్యనారాయణ, అనిల్ చారి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ వై నవనీత, పి శ్రావణి, ఉపాధ్యక్షులు ప్రకాష్ కుమార్, ముఖ్య సలహాదారులు టి ప్రవీణ్, న్యాయ సలహాదారులు మల్లేష్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ పనులు పూర్తి చేయాలి

- ప్రజా దర్బార్‌లో వినతి



నవతెలంగాణ-ధూల్ పేట్

గోషామహల్ చుడీబజార్‌లో పెండింగ్‌లో ఉన్న డాక్టర్. అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని మాదిగ బందు మిత్ర సంఘం నాయకులు అల్వాల్ శివ కుమార్ అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ప్రజా దర్బార్‌లో ప్లానింగ్ బోర్డు చైర్మెన్ చిన్నా రెడ్డికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే డాక్టర్.అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు గత కొంత కాలంగా ఆలస్యం చేస్తున్నారన్నారు. పనులు పెండింగ్‌తో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలు నివాసం కొనసాగిస్తారని తెలిపారు. స్థానికులకు అందుబాటు లో ఉండేలా గత ప్రభుత్వంలో నిర్మాణం పనులు చేపట్టారన్నారు. అధికారులు బడ్జెట్ పేరుతో పనులను పూర్తి చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఫంక్షన్ హాల్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అల్వాల్ శివ కుమార్, అనిల్ కుమార్, సుమన్ కుమార్, సదానంద్ , వినయ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహా నగరంలో మహిళల సౌకర్యార్థం.. బస్సులను పెంచాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

హైదరాబాద్ మహా నగరంలో మహిళల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను పెంచాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి. శశికళ, అధ్యక్షులు ఎన్. లక్ష్మమ్మలు అన్నారు. ఐద్వా మహిళా సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంతో పాటు హైదరాబాద్ నగరంలో మహిళలకు బస్సు ఫ్రీ చేసిన తర్వాత బస్సుల సంఖ్య పెంచకపోవడం వల్ల రద్దీ పెరుగుతోందన్నారు. ప్రధానంగా నగరంలో బస్సుల్లో ప్రయాణించే మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారన్నారు. మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హైదరాబాదు రీజియన్‌లో బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులకు బదులు ప్రభుత్వం డీలక్స్ బస్సులను పెంచడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం మహిళల సమస్యలను గుర్తించి బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు హైదరాబాద్ నగరంలో డీలక్స్ బస్సుల బదులు ఆర్డినరీ బస్సులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు ఎల్ కవిత, ఎం జ్యోతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గత ప్రభుత్వంలో ఇండ్లు పొందని అర్హులైన లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరుతూ రాంనగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆవుల లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ యువజన నాయకులు ఎం.అరవింద్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లోని పలు ప్రాంతాలలో అనేక మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వంలో మిగిలిన ఇండ్లను వీరికి కేటాయించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో తస్లీమాబేగం, తమీన్నగం, షాబానాబేగం, రేఖ, ఫాతిమాబేగం, అజార్, సిరజ్, మజార్, తదితరులున్నారు.



తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టీఆర్ కళా మందిరంలో శివానీ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పద్య నాటకం పోటీలో మంగళవారం మెదక్ జిల్లా బండపోతుగల్లు గ్రామానికి చెందిన భగవత్ గీత భజన మండలి బాల బాలికకు గీతా పారాయణం చేశారు. నవతెలంగాణ కల్చరల్

ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకోవాలని నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మెడి కల్ సూపరింటెండెంట్ నజియా నౌషీన్ సిద్ధిఖా అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. నాంపల్లి ఏరియా ఆస్పత్రి ఆవరణలో ప్రజలకు ఉచితంగా యోగా శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. నిత్యం ప్రజలకు వివిధ శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండాలంటే యోగా మంచి సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగా ఆవశ్యకత తెలుసుకోని ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. యోగా నేర్చుకొనుటకు ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. యోగ నేర్పడానికి శిక్షణ నిపుణులను ఆయుష్ శాకే నియమిం చిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే యోగా శిక్షణనేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగ సెంటర్‌కు రావాలని పిలుపునిచ్చారు. యోగ వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని చెప్పారు. మూడు షిఫ్టులుగా యోగ శిక్షణ ఇస్తారని తెలిపారు. ఉదయం 6 :30గంటల నుండి 7:30 గంటల వరకు, 9 గంటల నుండి 10 గం టల వరకు, 11 నుండి 12 గంటల వరకు ఈ శిక్షణ ఉం టుందన్నారు. ప్రజలందరూ సద్వినియోగించుకోవాలన్నా రు. యోగ శిక్షణ కోసం 8008553888 నెంబర్ సంప్ర దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ ఇ న్‌చార్జి, హెూమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి తదితరు పాల్గొన్నారు.

'ఎరుకలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ప్రభుత్వాలు'

- తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఎరుకల జనాభా 8 లక్షలకు పైగా ఉంటుందని, అలాంటి తమను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని ఎరుకల ప్రజల అభివృద్ధి గురించి మాట్లాడకపోవడం బాధాకరమని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి (టీవైపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమితి రాష్ట్ర ప్రతినిధుల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కెమసారం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల్లో ఉన్న ఎరుకల జనాభాలో 90 శాతం మంది కేవలం పందుల పెంపకంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పందులపై ఆధారపడే ప్రతి ఎరుకల కుటుంబానికి 5 గుంటల భూమి కేటాయించాలని, ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి రూ.10 లక్షల రుణాలు ఇవ్వాలని, ఎరుకల యువతీ, యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసి బ్యాంకులతో సంబంధం లేకుండా 100 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని, హైదరాబాద్ కేంద్రంగా ఏకలవ్య యూత్ హాస్టలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వివిధ శాఖల్లో భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎరుకలకు ఇందిరమ్మ ఇండ్లలో మొదటి అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులు మనువాటి రవి, ఉండాడి అంజయ్య, రేవెల్లి తిరుపతి, సహాయ కార్యదర్శులు ఉండాడి వెంకటేష్, సాగర్, నడిగడ్డ కుమారస్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి మొగిలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల కేటగిరి మార్పు చేయకుంటే ఉద్యమమే

హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ వాటర్ వర్క్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు నారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

వాటర్‌వర్క్స్‌లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కార్మికుల గత జీఓ మార్చిన సందర్భంగా మిగిలిపోయిన వారందరిని కేటగిరి మార్చి జీవితాలు పెంచాలని యూనియన్ అధ్యక్షుడు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ వాటర్‌వర్క్స్‌లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కార్మికులు చాలీ, చాలనీ వేతనాలు రూ.13,500లతో హైదరాబాద్ నగరంలో బ్రతకడం చాలా కష్టంగా మారుతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 2023 ఆగస్టులో జీఓ 60 ద్వారా వేతనాలు పెంచిన సందర్భంగా కేటగిరి 2 లో చేర్చాల్సిన కార్మికులను కేటగిరి 1 లో చేర్చడం ద్వారా ప్రతి కార్మికునికి నెలకు రూ.4వేలు నష్టపోతున్నారు. కనుక అధికారుల తప్పిదాన్ని సరిదిద్ది కేటగిరి మార్చి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్‌టీపీ కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో అధికారులకు, ఎమ్మెల్యేలకు, ఎండీకి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే బోర్డు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, నాయకులు శ్రీనివాసరెడ్డి, కుమార్, ఆంజనేయులు,రమేష్, కుమార్,వీరాస్వామి, బాల్‌రాజ్., సురేష్, ప్రవీణ్, యాదగిరి, విజయ్, రమాదేవి, తార, బాబు, అశోక్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి...



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా మహబూబాబాద్‌కు చెందిన యాకయ్య (55) గత కొన్ని సంవత్సరాలు వాచ్మెన్‌గా పని చేస్తున్నాడు. బోయిన్ పల్లి అంజయ్య నగర్ లో సోమవారం అర్ధరాత్రి మృతి చెంది కనిపించాడు. నిర్మాణం లో ఉన్న భవనంపై నుంచి పడి మృతి చెందినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బోయిన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పవన్ కల్యాణ్ ఆశయాల కోసం పనిచేస్తా

- సినీ దర్శకుడు వారణాసి సూర్యా...



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశయాల కోసం తాను జీవితాంతం పనిచేస్తానని సినీ దర్శకుడు వారణాసి సూర్య అన్నారు.మంగళవారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ...పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీని ఏర్పాటు చేసి ఎన్ని ఎదురు దెబ్బలు ఎదురైనా పోరాడి నిలిచిన మహా నాయకుడు పవన్ కల్యాణ్ అని కొనియాడారు. నిస్వార్ధ సేవకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. అలాంటి నాయకుడికి మద్దతు పలకడమే లక్ష్యంగా రూ. 100 ఎమ్మెల్యే అనే కాన్సెప్ట్‌తో ప్రజల ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. ఇటీవల కొందరు పవన్ పై ఆరోపణ చేస్తుంటే సహించలేకపోతున్నానన్నారు. జనసేనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, భవిష్యత్తులో జనసేన అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేసి పవన్‌కు అండగా నిలుస్తానని అన్నారు.

డిప్యూటీ ఐఓఎస్ సస్పెండ్

- పాఠశాల సమయంలో పాఠశాలలను మూసివేసి లంచ్ పార్టీకి అనుమతినిచ్చిన వైనం
- పాఠశాలల విధులకు గైర్హాజరై లంచ్ పార్టీలో పాల్గొన్న 80 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

షేక్ పేట మండలంలోని ఉపాధ్యాయులు బోధన సమయంలో పాఠశాలలను మూసివేసి లంచ్ పార్టీకి అనుమతించిన షేక్ పేట మండల డిప్యూటీ ఐఓఎస్ కే.యాదగిరిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేశారు. ఈనెల 13న శుక్రవారం షేక్ పేట ఉపాధ్యాయులు తరగతి గదులను బందు చేసి అంతా ఒకచోట చేరి లంచ్ పార్టీ చేసుకోవడానికి అనుమతించిన బంజారా హిల్స్ గెజిటెడ్ హెచ్‌ఎం, షేక్ పేట డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కే యాదిగిరి విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా కలెక్టర్ అతనిని సస్పెండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఈ లంచ్ పార్టీలో పాల్గొన్న షేక్ పేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 80 మంది ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం చేసి లంచ్ పార్టీలో పాల్గొన్నందుకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారి పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ సి.ఈ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సీ.ఈ పనస రెడ్డిలతో కలిసి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోన్ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్స్, రెయిన్ వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజల అవసరాల దృష్ట్యా చేపట్టిన పనులను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. 141 వాటర్ లాగింగ్ పాయింట్ లను తగ్గించేందుకు శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే వర్షాకాలంలో సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెయిన్ వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్ చేపట్టిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో 12 వాటర్ హెూల్డింగ్ నిర్మాణాలను చేపట్టగా అందులో 4 పనులు పూర్తి కాగా మిగతా పనులు వివిధ ప్రగతి దశలో ఉన్నందున అసంపూర్తి పనులు జనవరి మాసంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హెూల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు ఫీజిబిల్టీ గుర్తించాలన్నారు. 125 జంక్షన్ల అభివృద్ధికి గుర్తించిన నేపథ్యంలో భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ సమస్య పరిష్కారానికి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్మెంట్, యుబిడి విభాగాల అధికారులతో కమిటీ వేసినట్టు ఈ కమిటీ జంక్షన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరంలో రూ. 124.68 కోట్ల అంచనా వ్యయంతో 195 సుందరీకరణ పనులు చేపట్టగా, అందులో 28 పనులు పూర్తి కాగా ఇంకా 167 పనులు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి దశలో ఉన్నాయని అట్టి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేసి ట్రాఫిక్ ఉన్న చోట పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా టెక్నికల్ ఫీజిబిలిటీ ఉన్న ప్రదేశాల్లో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలను ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్లు పథ్వి, బాలాజీ, జోనల్ ఎస్.ఈ లు రత్నాకర్, మహేష్ రెడ్డి, నిత్యానంద, శంకర్ నాయక్, చిన్నా రెడ్డి, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.



తార్నాక జంక్షన్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-ఓయూ

డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు, లా అండ్ ఆర్డర్, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, అధికారులు, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాక జంక్షన్‌లో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మూసివేసిన తార్నాక జంక్షన్‌ను వచ్చే జనవరి 2025 నాటికి వాహనాల రాకపోకల కోసం పున్ణప్రారంభించనున్నారు. ఇప్పటికే డివైడర్ల తొలగింపు, ఇతర మార్పులను చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "ప్రజల నుంచి ఎన్నో ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో తార్నాక జంక్షన్‌ను తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇది ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందన్నారు. అధికారులతో కలిసి పరిశీలించిన సందర్భంగా రహదారి పనులు ప్రస్తుతం జరుగుతున్నట్టు, ఈ పనులు డిసెంబర్ 2024 నాటికి పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించేందుకు జీహెచ్ఎంసీ కట్టుబడి ఉందన్నారు.



'కేసీఆర్ కనబడుట లేదు'

- ఓయూ ఏసీపీ జగన్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

ప్రతిపక్ష నేత కేసీఆర్ కనిపించడం లేదని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ ఫౌండర్ వలిగొండ నరసింహ, ఓయూ విద్యార్థి నాయకులు వేముల సురేష్ యాదవ్, నందు, అభిలాష్, కూరపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఓయూ ఏసీపీ జగన్‌కు మంగళవారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ప్రస్తుతం తెలంగాణ ప్రతిపక్ష నాయకుడిగా ఉండి కాంగ్రెస్ ప్రజా పాలనలో ఒక్కసారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోగా ప్రజలకు కనిపించడం లేదన్నారు. ఆయన అసెంబ్లీ కొచ్చి ప్రతిపక్ష నాయకడి హెూదాలో తన విలువైన సూచనలు, అనుభవాలు ప్రభుత్వానికి చెప్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వారి కుటుంబంలో వారసత్వ రాజకీయ పోరులో భాగంగా కేటీఆర్, హరీశ్ రావు ,కవిత ఒత్తిడి వల్ల బయటికి రాలేకపోతున్నాడేమోనని అనుమానం కలుగుతున్నదన్నారు. కేసీఆర్ ఆచూకీ ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ఉందని విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ గొల్ల కొమరయ్య కాలనీలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నిత్యం ఎంతో రద్దీగా ఉండే గొల్ల కొమరయ్య కాలనీలోని ప్రధాన రహదారి పై స్పీడ్ ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమిటీ హాల్‌పై మరో అంతస్తు నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని చెప్పారు. కమిటీ హాల్‌లోని మోటార్ పని చేయడం లేదని, నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని చెప్పగా లైట్ల ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వాసులు నల్లా కనెక్షన్ ఇప్పించాలని కోరగా, వెంటనే నల్లా కనెక్షన్ కల్పించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలనే లక్ష్యంతోనే తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో బోయగూడ కమాన్ నుంచి మల్లన్న గుడి వరకు ఎంతో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు ను అద్భుతంగా నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాననే విషయం అందరికీ తెలిసిందేనన్నారు.కార్పొరేటర్ కుర్మ హేమలత, డీసీ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, ఎలెక్ట్రికల్ ఏఈ , స్ట్రీట్ లైట్ ఏఈ అనూష, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, కాలనీ కార్యదర్శి నర్సింగ్, మనీష్, వినోద్, కుమార్ యాదవ్, శంకర్, జనార్దన్, గజ్జెల శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

గొల్ల కొమరయ్య కాలనీకి చెందిన భాగ్య ను మంగళవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. కాలనీ పర్యటన కు వచ్చిన ఆయన.. భాగ్య ఇటీవల చికిత్స చేయించుకొని ఆస్పత్రి నుండి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లారు. భాగ్య ను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ప్రజాపాలన కాదు.. దగా పాలన

- జేఏసీ వ్యవస్థాపక సభ్యులు అశోక్ యాదవ్



నవతెలంగాణ-ఓయూ

ప్రజాపాలన కాదు.. ఇది దగా పాలన అని బుధవారం ఓయూలో జరిగే ప్రజాపాలన కృతజ్ఞత సభను అడ్డుకుంటామని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు అశోక్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఓయూలో సభను పెట్టుకుంటే కచ్చితంగా అడ్డుకొని తిరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయలేదని., ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలేదని తెలిపారు. రైతుబంధు హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయలేదని, వద్దులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్‌ను పెంచలేదని అన్నారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరిట తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసగిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన తీరును ఖండిస్తూ ఓయూలో జరిగే ప్రజాపాలన సభను అడ్డుకుంటామని తెలిపారు. కాదు కూడదని సభను నిర్వహించి తీరుతామని ప్రగల్భాలు పలికితే వచ్చినప్పటి నుంచి మొదలుకొని తిరిగి వెళ్లేంతవరకు ఏమి జరిగినా దానికి బాధ్యత తీసుకునే విధంగా ఉంటే మాత్రమే నిర్వాహకులు సభను నిర్వహించాలని హెచ్చరించారు.

సిరిపురి కాలనీలో డిప్యూటీ మేయర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

తార్నాక సిరిపురి కాలనీలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ ఈస్ట్ ఆనంద్ బాగ్ ప్రేమ్ కుమార్, జీహెచ్ఎంసీ అధికారులు, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా, భారీ వర్షాల సమయంలో వరద నీరు నిలిచిపోకుండా సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కాలనీలో ఉన్న బాక్స్ డ్రెయిన్‌ను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. ఈ పనులకు సుమారు రూ. 1.27 కోట్లతో అంచనా వేసినట్లు తెలియజేశారు. కార్యాచరణను వేగవంతం చేసి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



మహీంద్రా విశ్వవిద్యాలయంలో 'స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్' ప్రారంభం

నవతెలంగాణ-బేగంపేట

మహీంద్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్' ప్రారంభమైంది. ఈ స్కూల్లో కలినరీ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో బీఎస్సీ (హానర్స్) కోర్సును అందుబాటులోకి తెచ్చింది. ఆధునిక హాస్పిటాలిటీ రంగంలో ప్రత్యేక నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ కోర్సు రూపొందించినట్టు మహీంద్రా విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ యాజులూ మెడూరి, మేనేజ్‌మెంట్ డీన్ చెఫ్ కే తిరుజ్ఞానసంబంతం తెలిపారు. బేగంపేటలోని తాజ్ వివన్టలో బ్రోచర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ "సంప్రదాయ నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికత కలయికతో గ్లోబల్ ప్రొఫెషనల్స్‌ను తీర్చిదిద్దడానికి ఈ కోర్సు దోహదపడనుంది. 60 సీట్లతో మొదటి బ్యాచ్ 2025 ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అడ్మిషన్లు జనవరిలో ప్రారంభం కానున్నాయి. 80 శాతం స్కోర్‌తో ఏదైనా బోర్డు నుంచి 10 ప్లస్ 2 తర్వాత విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎస్సీహెచ్ఎంసీటీ, జేఈఈ ప్రవేశ పరీక్ష స్కోర్ ద్వారా లేదా మహీంద్రా యూనివర్శిటీ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ఎంట్రన్స్ టెస్ట్-2025 (ఎంయూహెచ్ఈటీ 2025)కి అర్హత సాధించడం ద్వారా ప్రవేశాన్ని పొందవచ్చు. విద్యార్థులు దరఖాస్తులను ఞఞ.ఝబ్రజఅఅంతీఖబఅఅ-జవతీంటఎ.వంబ.ఱఅ లో చేసుకోవచ్చు. ఈ స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మా అత్యాధునిక ప్రోగ్రామ్‌ల పోర్ట్‌ఫోలియోకు ఒక అద్భుతమైన జోడింపు" అని అన్నారు. ఈ స్కూల్ విద్యార్థులకు మారుతున్న తాజా ట్రెండ్స్, టెక్నాలజీపై ప్రావీణ్యం కలిగించేందుకు కషి చేస్తుందన్నారు. ప్రసిద్ధ ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులు మాస్టర్ క్లాసులు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, వాస్తవిక అనుభవంతో అత్యుత్తమ విద్యను పొందుతార న్నారు. ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, వ్యూహాత్మక ఆలోచన శక్తితో కూడిన సమగ్ర నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులలో కలినరీ నైపుణ్యాలు మాత్రమే కాకుండా నాయకత్వం, వ్యాపారత్మక ఆలోచన, స్థిరమైన అభ్యాసాలను పెంపొందించేలా ఉంటుందన్నారు.

స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. వీటిలో వర్జీనియా టెక్, యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్‌లోని కాన్రాడ్ ఎన్. హిల్టన్ కాలేజ్ ఆఫ్ గ్లోబల్ హాస్పిటాలిటీ లీడర్‌షిప్, స్విస్ హెూటల్ మేనేజ్‌మెంట్ స్కూల్, సెసార్ రిట్జ్ కాలేజెస్, కలినరీ ఆర్ట్స్ అకాడమీ, స్విట్జర్లాండ్ ప్రముఖంగా ఉన్నాయి. మహీంద్రా హాలిడేస్, క్లబ్ మహీంద్రా వంటి దేశంలోని అత్యంత ప్రఖ్యాత హాస్పిటాలిటీ బ్రాండ్‌లతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఇవి విద్యార్థులకు పరిశ్రమపై అవగాహన, ప్రత్యక్ష శిక్షణ అందిస్తాయి. భారతదేశ హాస్పిటాలిటీ, కలినరీ రంగం సంవత్సరానికి సుమారు 250 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సాధిస్తుంది. ఇది దేశ జీడీపీలో 7.5 శాతం వాటాను కలిగి ఉంది. దేశ, విదేశీ టూరిజం వల్ల ఈ పరిశ్రమ 2033 నాటికి పది మిలియన్లకు పైగా కొత్త ఉద్యోగాలను సష్టించనుంది. ఈ రంగం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ, ఉద్యోగావకాశాలు, వ్యాపారత్మక అవకాశాలు, నైపుణ్యాభివద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది.

వర్గీకరణ సమస్య కొనసాగాలని ఆకాంక్షించే వారున్నారు



- డాక్టర్ పిడమర్తి రవి...

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రం లో కొంతమందికి వర్గీకరణ జరిగితే ఎక్కడ తమ ఉనికి కోల్పోతమో అని ఉందని, వర్గీకరణ సమస్య ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించే వారు రాష్ట్రంలో ఉన్నారని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. లక్డీకపూల్‌లోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్‌ను వారు మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ ఫలాలు అందాలని, అందుకు జిల్లాలను యూనిట్ గా తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి లో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి జనాభాకు తగిన విధంగా వర్గీకరణ ఫలాలు అందించి న్యాయం చేయాలన్నారు. మూడు దశాబ్దాల మాదిగ ఉద్యమంలో అనేక కీలక మలుపులు తిరిగాయని ఇప్పుడు రాష్ట్రం విడిపోయాక మాదిగలు తెలంగాణలో మెజారిటీ కులంగా, అతిపెద్ద కులంగా ఉన్నారని అన్నారు. మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్యాఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.మాదిగ మాల కులాల మధ్య వైరం పెరగకముందే వర్గీకరణ చేసి ఎవరి రిజర్వేషన్ ఫలాలను వాళ్లకు అందించాలన్నారు.

వివేక్ వెంకటస్వామి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేయలేదని కేవలం తన మంత్రి పదవి కోసం మాత్రమే ఉద్యమం చేసి తన దగ్గర ఉన్న డబ్బుతో మహాసభలు ఏర్పాటు చేస్తున్నాడని అన్నారు. మాలలపై వివేక్ వెంకటస్వామికి ప్రేమ లేదని కేవలం తన మంత్రి పదవి కోసమే మాలలను రెచ్చగొడుతున్నారని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉండాలని రాష్ట్ర మాదిగలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాదిగలు కీలక పాత్ర పోషించారని, బీజేపీ మందకృష్ణ మాదిగ వెంట మాదిగలు లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలకు అవినాభావ సంబంధం ఉంటుందని రేవంత్ రెడ్డి వెంట మాదిగలు ఎప్పటికీ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నంద్రు నరసింహ రావు మాదిగ, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, బొమ్మెర స్టాలిన్, శివ మాదుగుల తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అస్మాత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.. లగచర్ల రైతులపై అక్రమ కేసులు, థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణిచివేతను నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెం ట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, కాన్స్టెన్సీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఎజాజ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ మన్నే ఉదయ్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మైనార్టీ అధ్యక్షుడు మిరాజ్, కర్రే జంగయ్య గడ్డం నర్సింగ్ రావు, వాసు యాదవ్, ఖదీర్, పిట్ల రాజు, సంతోషి, శశికళ, మంజుల, కమల, పద్మ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు సూచన మేరకు... నరేష్ కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు

ఖైరతాబాద్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-బంజారా హిల్స్

విద్యుద్ఘాతంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటన ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్ నెహ్రూనగర్‌లో పూసల బస్తీకి చెందిన అనామిక దంపతులు స్థానికంగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు. సోమవారం ఇంటికి తాళం వేసి పనిమీద వెళ్లిపోయారు. అర్ధరాత్రి సమయంలో ఇంటి నుంచి దట్టమైన పొగలు వస్తుండడంతో గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖను వారు రప్పించి మంటలను ఆర్పివేశారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలియజేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విద్యుద్ఘాతంతో అగ్ని ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

బోరబండ డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

బోరబండలోని వీకెర్ సెక్షన్లో వాటర్ లైన్ పనులను కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్థానికులతో కలిసి డివిజన్‌లో పర్యటించి స్థానికులు తెలిపిన సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, కవిత, షైక్ వలీ, లక్ష్మి నాయక్, మున్నా, పాషా, నర్స, చంద్రకళ, గోపాల్ రెడ్డి, స్థానికా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



21న సభకు అనుమతివ్వండి

- ఓయూ రిజిస్ట్రార్‌కు బీఆర్ఎస్‌వీ వినతి

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఈ నెల 21న సాయంత్రం ఐదు గంటలకు నిరుద్యోగ విద్యార్థి గర్జన బహిరంగ సభకు అనుమతిఇవ్వాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డికి మంగళవారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు మాట్లాడుతూ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి సంవత్సర కాలంలో కేవలం 6000 ఉద్యోగాలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నిరుద్యోగ విద్యార్థుల పక్షాన నిరుద్యోగ విద్యార్థి గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిరుద్యోగ విద్యార్థులు అందరూ భారీ ఎత్తున వచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శిలు జంగయ్య,రాజేష్ నాయక్, రమేష్ గౌడ్, శివ, కొంపెల్లి నరేష్, బొల్లు నాగరాజు, శ్రీమాన్ నర్సింగ్, మిథున్ ప్రసాద్, రామకష్ణ ,నాగేందర్ రావు, అవినాష్, శ్రీకాంత్, సందీప్, హరీష్ ,పవన్,సాయి ,రాఘువ. పాల్గొన్నారు.



రేపు అసెంబ్లీ ముట్టడి

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తే సహించేది లేదని మాల సంఘాల హెచ్చరించాయి. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 19న అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాల మహానాడు సంఘాల జేఏసీ సమావేశంలో నాయకులు మందాల భాస్కర్, జేసీ చైర్మెన్ చెన్నయ్య, రామచందర్, జంగా శ్రీను,వినోద్,మన్నే శ్రీధర్ రావులు మాట్లాడుతూ... 2004లోనే దేశ అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణ చెల్లదంటూ ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ ఏకపక్షంగా బీజేపీకి మద్దతు పలకగా మాలాంత కాంగ్రెస్ వెంట నడిచారని అన్నారు. మాలల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని మరిచిందని మండిపడ్డారు.వర్గీకరణ చేస్తే ఎట్టి పరిస్థితులను సహించబోమని హెచ్చరించారు. లక్షలాదిమందిగా ఈనెల 19న అసెంబ్లీని ముట్టడించి మాలల ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తుల ఐక్య సంఘలా నాయకులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి : కౌన్సిలర్ తుడుం గణేష్



నవతెలంగాణ-మేడ్చల్

వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాని కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. మంగళవారం చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డితో కలిసి రూ.10 లక్షలవ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గలిపించిన వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మర్రి నర్సింహారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వెంకటేష్, నరేష్,పవన్, యాదయ్య, అర్జున్, అంజనేయులు, భుజంగరావు, శ్రీనివాస్, శంకరయ్య నరసమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

పోచారం కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ నాయ కులు పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్డు గుంతలు మాయమై ప్రమాదం జరుగుతున్నాయని వినతి పత్రం అందజే శారు. సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జన రల్ సెక్రటరీ మెట్టు గణేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసి డెం టట్ కృష్ణారెడ్డి, టీపీసీసీ కన్వీనర్ నల్లమల్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అధ్యక్షులు బద్రి హేమంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, టీసీ సెల్ కన్వీనర్ చంద్రకాంత్, యూత్ ఇన్‌చార్జి మల్లికార్జున్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, తదిరతరులున్నారు.

రామంతాపూర్, భగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ భగాయత్ కాలనీల అభి వృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతాపూ ర్ భగాయత్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరరావు కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణానగర్ కాలనీలో డ్రయినేజీ సమస్య ఉండడం వలన విషజ్వరాల బారిన పడుతున్నారని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రూ. 71,40,000 వ్యయంతో డ్రయినేజీ లైన్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జహంగీర్, గౌరవ అధ్యక్షులు స్వామి, కాలనీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నరసింహ రెడ్డి, విజేందర్ రెడ్డి, నాగేష్, రాములు, మల్లేష్, జాన్ ముల్లార్, శోభన్, కాశం గౌస్ బీఆర్ఎస్ నాయకులు సురం శంకర్, చాంద్ పాషా, నరేష్, బోసాని పవన్, ప్రశాంత్ గౌడ్, మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, అనంద్, సాయి, సురేష్ తదితరులున్నారు.

ఇందిరమ్మ రాజ్యమంటే రైతులకు సంకెళ్లు వేయడమేనా..







- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- లగచర్ల రైతుల అరెస్టును నిరసిస్తూ పలు చోట్ల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమంటే రైతులకు సంకెళ్లు వేయడమేనా? అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లగచర్ల లో రైతుల అక్రమ అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాలకు మేరకు ఉప్పల్ రింగ్‌రోడ్డులోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటు బాధ్యులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజక వర్గమైన కొడంగల్‌లోని లగచర్ల రైతులు తమ భూమిని తామే సాగు చేసుకుంటా మంటే, లేదు కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. రేవంత్ నియంతృత్వ అరాచక పరిపాలన లో దళిత రైతులను అక్రమంగా అరెస్టు చేసి గత నెల రోజులుగా వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ టెర్రరిస్టుల్లాగా జైల్లో బంధించి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సీఎం బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బన్నాల గీత, కార్పొరేటర్లు ప్రభుదా స్, దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ఉద్యమ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

లగచర్ల రైతులపై సర్కారు కక్ష్య సాధింపు

బోడుప్పల్

లగచర్ల రైతులపై రేవంతర్‌రెడ్డి సర్కారు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు లగచర్ల గిరిజన, దళిత రైతులను కాంగ్రెస్ జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెటి థర్డ్ డిగ్రీ ఉప యోగిస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహేష్, మధుసూదన్ రెడ్డి, హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి, మనోరంజన్‌రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురా లు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి, తదితరులున్నారు.

మేడ్చల్‌లో..

లగచర్ల ఘటనలో అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి విష్ణుచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలో ని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులను వెంటనే విడుదల చేయాలని, వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఓట్లు వేసి గెలిపించిన పాపానికి రైతుల పై అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం హేయనీయమన్నారు. వారిని విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుడుం గణేష్, కోఆప్షన్ సభ్యులు అకిటి నవీన్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షుడు రఘుపతి రెడ్డి, యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు సందీప్ గౌడ్, సంజీవరావు, మల్లేష్,మహేందర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- అభివృద్ధికి నిధులు కేటాయించాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వినతి

నవతెలంగాణ-జవహర్ నగర్

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధికి నిధులు కేటాయించాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాను కలిసి వినతి పత్రం అందజేశారు. జవహర్ మున్సిపల్ పరిధి లోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఫైరింగ్ కట్ట వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరించాలని, మున్సిపల్ కౌన్సిల్‌లో చేసిన తీర్మానం కాపీని అందజేశారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను త్వరగా విడుదల చేసి, జీహెచ్ఎంసీకి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. నగర పాలక సంస్థలో పరిధిలోని ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కార్మికులను నియమించడానికి వీలు కల్పించాలని కోరారు.

కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ప్రభుత్వ స్థలాలు కోని మోసపోవద్దు
- బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు మేయర్ అజయ్ యాదవ్ విజ్ఞప్తి
- రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సర్వే
- హద్దులు దాటితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరిక



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38లలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించే స్థలాన్ని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 లలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్, కమిషనర్ జీ.రామ లింగం, మేడిపల్లి తహసీల్దారు హసీనాలతో కలిసి పర్యటించారు. అనంతరం మేడిపల్లి తహసీల్దారు, మేయర్ అజయ్ యాదవ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కొంతమంది స్వార్థపరుల కారణం గా రోజు రోజుకు కుంచించుకు పోతుందనిన్నారు. ఇలా అయితే భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు అవసరాలకు భూమి లేకుండా పోతుంద ని, దానిని దృష్టిలో ఉంచుకుని ఎవరూ దళారులు మాటలు నమ్మి ప్రభుత్వ భూమిలో ఎలాంటి కొనుగోళ్ళు చేయవద్దని తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్‌లోని శ్రీనివాసపురంలో వల్లపు జగన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు,. అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యా రు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీ ఎస్ఎస్ ప్రభాకర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అయ్యప్ప మహా పడిపూజ కఠిన నియమాలతో కూడిన పూజ అని, అయ్యప్ప పూజతో భక్తులకు ఆనందం, ఆహ్లాదం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్‌కే నగర్ అంతయ్య కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపును లయన్స్ జిల్లా గవర్నర్ కృష్ణ ప్రసాద్‌తో పాటు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. చుట్టు పక్కల కాలనీల ప్రజలకు వివిధ వైద్య సేవలను అందిస్తున్న క్లబ్ సేవలను కొనియాడారు. జిల్లా స్థాయిలో కూడా క్లబ్ కార్యక్రమాలలో పాలు పంచుకుంటామని తెలిపా రు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డా.అనిల్ బృందం లయన్స్ కండ్ల పరీక్షలు చేశారు. 163 మంది క్యాంపులో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 61 మంది స్త్రీలు కాన్సర్ పరీక్షలు చేయించు కున్నారు. పద్మసాయి డెంటల్ క్లినిక్ డా .దినేష్ బృందం దంతాల పరీక్షలు పరీక్ష చేశారు. డా.హరగోపాల్ జనరల్ పరీక్షలు, సీయన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ స్క్రీనింగ్ చేశారు. క్యాంపు లో లయన్స్ జిల్లా నాయకులు హనుమంతరావు, నాగన్న, సావిత్రి పాల్గొని అభినందనలు తెలిపారు. క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి సెక్రటరీ వరప్రసాద్, సభ్యులు సురేష్ కుమార్ ,మోహన్ , సునీల్, కాలనీ నాయకులు కెవిఎస్ నాయకుడు నర్సింగ్ రావు, సీఐటీయూ నాయకురాలు సుమిత్ర, మహిళా నాయకురాలు నాగమణి ఇతరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబరు 20లోని వివిధ కాలనీలలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.12.30 లక్షలతో చేపడు తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ అన్నమరాజు సుమిత్ర సురేశ్ ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్

నవతెలంగాణ - చర్లపల్లి

భారత్ గ్యాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను అకారణం లేకుండా తొలగించడం అన్యాయమని, తిరిగి వారిని వీధుల్లోకి తీసుకోవాల ని యూనియన్ అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్ అన్నారు. మంగళవారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని భారత్ పెట్రోలియం ఎల్పీజీ ఫిల్లింగ్ ప్లాంట్ కార్మికులు కంపెనీ వద్ద కార్మికులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను తొలగించి బీహార్ కార్మికులతో పనులు చేయిస్తు న్నారని తప్పు పట్టారు. బీహార్ నుండి వచ్చిన కార్మికులను తొలగించి భారత్ గ్యాస్‌లో పనిచేసే కార్మికులను తీసుకోవాలని, లేనియెడల నిరసన ఉధృతం చేస్తామని కార్మిక నాయకులు తెలిపారు. కాగా కార్మికులు శాంతియుతంగా తన నిరసన తెలుపుతుండగా పోలీసులు చెదరగొట్టారు.

కార్మికులకు అండగా శ్రీదేవి యాదవ్



భారత్ పెట్రోలియం ఎల్పీజీ ఫిల్లింగ్ ప్లాంట్ కార్మికుల నిర్వహిస్తున్న ధర్నాకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అండగా నిలిచారు. భారత్ గ్యాస్ ప్లాంట్‌లో మేనేజర్ వేద ప్రకాష్, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ అశోక్‌లతో కార్పొరేటర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్‌లోని వివిధ కాలనీలోని కార్మికులు 25 ఏండ్లుగా ఈ ప్లాంట్‌లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారికి అన్యాయం జరగకూడదని యాజమాన్యానికి సూచించామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారిని పనిలోకి తీసుకొని తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరుగుతుందని, అది ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు, సీపీఐ జిల్లా నాయకులు శంకర్ రావు, నారా నరసింహ, కార్మికులు సూరిబాబు, కడప శీను, నగేష్, అశోక్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి 18వ పడిపూజ



నవతెలంగాణ - జవహర్ నగర్

దైవ నామస్మరణతోనే మనిషికి ముక్తి లభిస్తుంద ని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతారని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం బాలాజీ నగర్‌లోని ముత్తుస్వామి కాలనీలో పొట్లపల్లి పాండురంగ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, బండకింది ప్రసాద్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన పెయింటర్ నరహరి ఇటీవల మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న తోటి పెయింటర్లు మంగళవారం వారి అసోసి యేషన్ తరపున మృతుడి కుటుంబ సభ్యులకు రూ.18వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ యూనియన్ లోని సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అందరూ కలిసి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రమేష్ సురేష్, మూర్తి, సుధాకర్, ఆసిఫ్, నజీర్, రాజేష్, చిన్నా యాదగిరి పాల్గొన్నారు.

బూత్ అధ్యక్షుల నియామకం



నవ తెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17బూత్‌లకు నూతన అధ్యక్షులను జిల్లా ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పార్టీ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఎన్నికైన అధ్యక్షులు తమ తమ బూత్‌లలో పార్టీని బలోపేతం చేసే విధంగా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్,మున్సిపాలిటీ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్, బీజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు బట్టికడి విక్రమ్,బూత్ అధ్యక్షులు సుంకు నవీన్ ముదిరాజ్, మలిగే శ్రీకాంత్, నామాల మధుసూదన్ రెడ్డి, ముక్కిడిగాళ్ల మహేష్, అభిలాశ్, వినోద్, అశోక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ ఎన్నికల అధికారి బోడ శ్రీనివాస్



నవతెలంగాణ-కీసర

బీజేపీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ ఎన్నికల అధికారి బోడ శ్రీనివాస్ అన్నారు. కీసర మండలంలోని కరీంగూడ బూత్ 197 అధ్యక్షులుగా దేశం భానుచందర్ గౌడ్, బోగారం శక్తికేంద్రంలోని బూత్ 293, 294 అధ్యక్షులుగా దుర్గం వేణు యాదవ్ , పండుగ మురళి ముదిరాజ్ నుండి నామినేషన్ పేపర్స్‌ను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ కీసర మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాలాను పరిశీలించిన చైర్మెన్



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల చౌరస్తా వద్ద ఉన్న నాలాను మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి మంగళవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. హద్దులను గుర్తించి నాలా కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్, ఇరిగేషన్ ఏఈ పరమేష్, స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, అకిటిబాల్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

కృష్ణానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతక కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.ఎస్.ఎన్. మూర్తి, జె.రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.దేవరాజ్, సంయుక్త కార్యదర్శులుగా డి.శ్రీని వాస్ యాదవ్, బి.బాలయ్య గౌడ్, శ్యామ్ సుందర్ , కోశాధికారిగా ఎ.అంజయ్య గౌడ్‌లు గెలుపొందా రు. మహిళ ఉపాధ్యక్షురాలుగా జయమ్మ, మహిళ సంయుక్త కార్యదర్శిగా కృష్ణవేణి, కార్యనిర్వహక కార్యదర్శిగా అనంత చారి, సాంస్కృతిక కార్యదర్శిగా వెంకటేశ్వరరావు లు గెలుపొందారు.

గురుకుల హాస్టల్‌లో సమస్యలను పరిష్కరించాలి

- బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రభుత్వం గురుకుల హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం కీసర మండల కేంద్రంలోని గురుకులంలో ఎలుకలు కరిసిన విద్యార్థులను హాస్పిటల్‌లో పరామర్శించడానికి వెళ్లిన ఏనుగు సుదర్శన్ రెడ్డిని కీసర పోలీస్‌లు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలుకలు కరిచి అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను పలకరించడానికి వస్తే పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బాత్రూం సౌకర్యం లేక హాస్టల్లోకి పాములు, ఎలుకలు వస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పరిపాలనతోనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికైన హాస్టల్‌లో వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, నాయకులు నల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ నేత శేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

- పారిశుధ్య కార్మికులకు 200 దుప్పట్ల పంపిణీ
- జీహెచ్ఎంసీ సిబ్బందికి కంటి పరీక్షలు



నవతెలంగాణ - చర్లపల్లి

కాంగ్రెస్ నాయకులు, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ, లయన్ గుంటుక శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా 200మంది శానిటేషన్ సిబ్బందికి బ్లాంకెట్లను, మున్సిపల్‌కు సీసీ కెమెరా, మైక్‌కు అందజేశారు. జీహెచ్ఎంసీ ఉద్యోగులకు కంటి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు శేఖర్ రెడ్డిని శాలువలతో సన్మానించారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వేలకట్టలేనివని

పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని శేఖర్ రెడ్డి అన్నారు. కరోనా సమయంలో వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్, వైస్ గవర్నర్లు కె.ఇన్నారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, లయన్స్ ప్రతినిధులు విజయ్ కుమార్, సదానందం, నందికొండ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ఒనాయకులు, నాచారం మహంకాళి దేవాలయం చైర్మన్ గుంటుక కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
4
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

అనాథలకు అన్నదానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు బుద్ధ గౌరీశంకర్ గౌడ్ మరణించి నెల రోజులు గడిచినందున ఆయన కుమారుడు బుద్ధ హిమవంత్ గౌడ్ హెచ్ఎంటీ కాలనీలోని నిర్మాణ్ అనాథశరణాలయంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిలారపు జగదీశ్వర్, అభిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'షాప్ యాజమానులు ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలి'

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ప్రతి షాప్ వారు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలని మూసాపేట ఎఎంఒహెచ్ డాక్టర్ కార్తీక్ అన్నారు. మంగళవారం బిజినెస్ (ట్రేడర్స్) ఓనర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ షాప్ బయట రెండు 35 ఎల్ డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. 120 నిషేధిత ప్లాస్టిక్‌ను వాడకూడదన్నారు. హోటల్స్, ఇతర తినుబండారాలలో పనిచేసే ప్రతి ఒక్కరు వాక్సినేషన్ చేసుకోవాలన్నారు. హ్యాండ్ గ్లౌస్, ఫేస్ మాస్క్, తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలన్నారు. హెల్త్‌కి సంబంధించిన రూల్స్, రేగులేషన్స్ పాటించాలని, లేనిచో భారీ జరిమానాలు వేసి పోలీసు కేస్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్, ఎస్ఆర్పిఎస్, జవాన్లు, ఎస్ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.



అసంపూర్తిగా ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరిస్తా..

- పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భాగ్యనగర్ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాలనీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా భాగ్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో డ్రయినేజి సమస్యను, వరద నీటి కాల్వను నిర్మించాలని, ట్రాఫిక్ ఇబ్బందులను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భాగ్య నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పాదయాత్ర చేపట్టామన్నారు. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళల అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గోవింద్ హోటల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న, వరద నీటి పైపులైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైపులైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా కొంతమేర పూర్తిచేసామని, మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని రానున్న పది రోజులలో పూర్తిచేసి వాహనదారులకు వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సీసీ రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ శంకర్‌కు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సినీ పరిశ్రమకు చేసిన కృషికి గుర్తింపుకుగాను తెలంగాణ ప్రభుత్వం స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజుకు ఫిలిండెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో ఆయనను సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమ గురించిన పలు అంశాలను చర్చించారు. సినీ పరిశ్రమ గురించి పూర్తి అవగాహన కలిగిన దిల్ రాజును ఎఫ్‌డీసి చైర్మెన్‌గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



రెండో అంతర్జాతీయ సింపోజియం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకురావడమే సింపోజియం లక్ష్యమని జేఎన్‌టీయూ-హైదరాబాద్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ హైదరాబాద్, ఐఐటీ గౌహతి సంయుక్త ఆధ్వర్యంలో "ఆల్గల్ పరిశోధనలో పురోగతులు" పై రెండవ అంతర్జాతీయ సింపోజియం నిర్వహించారు. ఈ సింపోజియం చైర్మెన్‌లుగా ఐఐటీ గౌహతికి చెందిన ప్రొఫెసర్ కౌస్తుభా మోహంతి, సీఎస్ఐఆర్-ఐఐసీటీ హైదరాబాద్‌కి చెందిన డా.ఎస్. వెంకట మోహన్ వ్యవహరించారు. కన్వీనర్‌గా జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ వి.హిమబిందు, జాయింట్ కన్వీనర్‌గా, కోయంబత్తూరు కరుణ్య యూనివర్శిటీ డా.సత్య సుందర్ మోహంతిలు సేవలందించారు. ఈ కార్యక్రమానికి బయోటెక్నాలజీ విభాగం డీబీటీం, సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రీసెర్చ్ కౌన్సిల్ సీఎస్ఐఆర్ మద్దతు అందించారు. వివిధ దేశాల ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, ఆర్ అండ్ డి ల్యాబొరేటరీల శాస్త్రవేత్తలు తమ పరిశోధనలు ప్రదర్శించడమే కాకుండా, పరస్పర ఆలోచనలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, యూసీఇఎస్‌టీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వెంకట నరసింహ రెడ్డి హాజరై సింపోజియం ప్రాముఖ్యతను ప్రశంసించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ.. ఈ రకమైన సదస్సులు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధనకు దోహదపడతాయన్నారు. జీవ ఇంధన ఉత్పత్తి, గ్లోబల్ కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గింపు వంటి కీలక సమస్యల పరిష్కారానికి ఆల్గీ ఒక ఆశాజనకమైన పరిష్కారమని పేర్కొన్నారు. ఈ సింపోజియంలో 100కి పైగా పీహెచ్‌డీ , మాస్టర్స్ విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనలపై ప్రసంగించారు. ఇతర శాస్త్రవేత్తలతో సంభాషణ ద్వారా అనేక కీలకమైన ఆవిష్కరణలను చర్చించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఇలాంటి సింపోజియాలు శాస్త్రవేత్తలు, విద్యావేత్తల మధ్య ఇంటర్-ఇన్‌స్టిట్యూట్ సహకారాన్ని పెంపొందించేందుకు తోడ్పడతాయని అన్నారు. ఈ సహకారం పర్యావరణ సమస్యల పరిష్కారం లో ముఖ్య పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్ర మం జాయింట్ కన్వీనర్ డా. సత్య సుందర్ మోహంతి ధన్యవాదాలతో ముగిసింది.

సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల పరిశీలన

- బౌరంపేటలో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం
- సబ్‌స్టేషన్లు, టవర్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన సీఎండీ
- పనుల పట్ల ముషారఫ్ ఫరూఖీ ఆరా



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా కోసం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తగు చర్యలు చేపట్టింది. సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వేసవి సన్నాహక చర్యల్లో భాగంగా జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. మేడ్చల్ పరిధిలోని బౌరంపేటలో నిర్మితవుతున్న 132 కేవీ సబ్ స్టేషన్‌ను, టవర్ నిర్మాణ పనులు తనిఖీ చేసిన సీఎండీ, బౌరంపేట్ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేసిన 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు.

వివిధ పనులు ఇలా..

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వేసవి కాల సన్నాహక చర్యల్లో భాగంగా చేపట్టిన పనుల్లో హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో 35 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హబ్సిగూడ సర్కిల్ పరిధిలో 90 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/అదనంగా ఏర్పాటు, 545 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/అదనంగా ఏర్పాటు, సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో 127 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 4 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 25 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 232 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో 49 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 7 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 23 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/అదనంగా ఏర్పాటు, 309 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలో 46 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 73 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 67 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 9 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 24 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 171 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో 18 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 6 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 137 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు వంటి వివిధ పనులు చేపట్టారు.

రంగారెడ్డి జోన్‌లో ఇలా..

విద్యుత్ డిమాండ్‌లో భారీ పెరుగుదలకు అవకాశమున్న రంగారెడ్డి జోన్ పరిధిలో 254 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 26 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 81 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 1252 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు చేయనున్నారు.

పెరుగుతున్న విద్యుత్ వినియోగం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ వినియోగం గతేడాది ఎండా కాలంతో పోల్చుకుంటే గణనీయంగా పెరుగుతున్నది. గతేడాది 3756 మెగావాట్లుగా నున్న గరిష్ఠ డిమాండ్ ఈ ఏడాది దాదాపు 16 శాతం వద్ధితో 4352 మెగా వాట్లుగా నమోదైంది. గతేడాది 81.39 మిలియన్ యూనిట్లుగా ఉన్న వినియోగం దాదాపు 12 శాతం వద్ధితో 90.68 మిలియన్ యూనిట్లకు చేరింది. రాబోయే 2025 వేసవిలో సైతం విద్యుత్ డిమాండ్ గతం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గణనీయమైన వద్ధి నమోదు అవుతుందని అంచనా వేశారు. డిమాండ్ ఎంతగా పెరిగినా సరఫరాలో ఎలాంటి ఆటంకాల్లేకుండా చూడాలనే ప్రభుత్వ ఆదేశాలనుసారం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, అధికారులు సిబ్బంది సెక్షన్ స్థాయిలో డిమాండ్‌ను ముదింపు చేస్తూ తగు ఏర్పాట్లు చేసే పనుల్లో నిమగ్నం అవున్నారు. ఈ తనిఖీల్లో టీజీఎస్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్, మేడ్చల్, అట్లూరి కామేష్, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ వై.చిరంజీవులు, ట్రాన్స్ కో సూపరింటెండింగ్ ఇంజినీర్ రాంజీ, సూపరింటెండింగ్ ఇంజినీర్, మేడ్చల్ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట

- పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్, జలవాయ్ విహార్, భాగ్య నగర్ కాలనీలలో రూ.64 లక్షల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావులు ముఖ్యఅతిథులుగా హజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ.64 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని హామి ఇచ్చారు. హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరమన్నారు. సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడోదన్నారు. పనులల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీశైలం గౌడ్ ఎన్నిక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శివంపేట్ మండల్ నవాబ్‌పేట్ విలేజ్‌లోని ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ని యూనియన్ ఉద్యోగులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం, ఎంప్లాయిస్‌తో కలిసి సమావేశం అయ్యారు. యూనియన్ సభ్యులను కూన శ్రీశైలం గౌడ్ కంపెనీలో పనిచేసే ఎంప్లాయిస్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎంప్లాయిస్ సమస్యలు ఏవైనా తాను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి.వెంకటేశ్వర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మైసయ్య, దయాకర్, ఎస్. వి. సుబ్బారావు, బి.లక్ష్మణరావు, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి



- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-1 కాలనీ వెల్ఫేర్ సంక్షేమ సంఘానికి నూతనంగా ఎన్నుకున్న కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామి ఇచ్చారు. ఎలాంటి సమస్యనైన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. కాలనీ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలని, ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలియజేశారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ఫేస్-1 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు



బత్తిని వెంకటేశం గౌడ్ అధ్యక్షుడు, తుమ్మల రామ్ రెడ్డి ఉపాధ్యక్షుడు, మారోజు కుమార చారి, జనరల్ సెక్రటరీ, పంటకాపు రఘు జాయింట్ సెక్రటరీ, కొత్త లక్ష్మి ట్రెజరర్, నార్ని హేమలత కల్చరల్ సెక్రటరీ, కె యాదవ రెడ్డి అడ్వైజర్, టి నర్సింగ్ రావు అడ్వైజర్, వి భీష్మ కుమార్ అడ్వైజర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సభ్యులను సత్కరించిన సురభి రవీందర్ రావు

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-1లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలుపొందిన వారిని సురభి రవీందర్ రావు శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ఏలాంటి సమస్యలు ఉన్న వాటిని తీర్చడంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.వెంకటేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మారోజు కుమార చారి, జాయింట్ సెక్రటరీ రఘు, కోశాధికారి లక్ష్మీ, కల్చరల్ సెక్రటరీ హేమలత, అడ్వైజర్లు యాదవ రెడ్డి, నర్సింగరావు, బిష్మ , శంకర్, మనోహర్, ఖాదీర్, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం పోరాడేది సీపీఐ



- పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వ్యక్తి కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పోరాడేది సీపీఐ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట శాఖ పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సందర్భంగా మంగళవారం శాఖ సభ్యులకు, పార్టీ సభ్యత్వ కార్డులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమాని గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి అధ్యక్షత వహించగా ఉమామహేష్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వాలు అందచేసి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కొరకు ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని, తెల్లదొరలు, నల్ల దొరలు కాదు సంపూర్ణ స్వాతంత్రం నినాదాన్ని ఇచ్చి అందరికి సమానమైన ఫలాలు అందించాలంటే సోషలిస్టు వ్యవస్థతోనే అది సాధ్యమని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక త్యాగాలను చేసిన చరిత్ర సీపీఐకే ఉందన్నారు. ఈ రోజు కేంద్రంలో, రాష్టంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేద ప్రజలకు కనీస అవసరాలైనా భూమి, విద్య, వైద్యంను ప్రజలకు ఉచితంగా అందించకుండా మరిన్ని పన్నులు మోపి వాటికి దూరం అయ్యే విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. పేద మధ్యతరగతి ప్రజలపైన పన్ను భారం వేసి పారిశ్రామికావేత్తలకు పన్ను రేట్లు తగ్గించి, రుణాలు ఇచ్చి వ్యాపారం చెయ్యడానికి ఉపయోగపడుతున్నాయయే తప్ప పేద ప్రజలకు మాత్రం సంపన్నులకు ఇచ్చిన రాయితీలను కూడా ఇవ్వట్లేదని ఆక్షేపించారు. అన్ని బూర్జువా పార్టీలు వారి నాయకత్వం లేక పెట్టుబడిదారుల కోసం పని చేస్తాయని కానీ కమ్యూనిస్టులు మాత్రం పేద, మధ్యతరగతి ప్రజల కోసం అనుక్షణం పోరాటం చేస్తారని పేర్కొన్నారు. సీపీఐ సభ్యత్వం అందరికి ఇవ్వరని దాని సిద్ధాంతం కోసం ఎర్రజండా పట్టేవారికి మాత్రమే ఇస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జానకిరామ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సభ్యులు నగేష్ చారి, సోమయ్య, సామెల్, రవి, నర్సింహరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి







నవతెలంగాణ-కూకట్‌పల్లి

రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల ప్రకారం మంగళ వారం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైల్లలో నిర్బంధిం చిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ.. స్థానిక నాయకులతో కలిసి రిక్షా పుల్లర్స్ కాలనీలోని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లగచర్ల రైతులు తమ భూమి అని అన్నందుకు, అరెస్టు చేసి గత 40 రోజుల నుండి వారిని జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగి ంచి, గుండె నొప్పికి గురైతే వారి చేతికి సంకెళ్లు వేసి దేశద్రోహులలాగా చూస్తున్నారని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతును రాజులు చేస్తామని చెప్పి, రైతుబంధు రైతు బీమా ఇలాంటి పథకాలు అన్ని తీసేసి, రైతులను జైలు పాలు చేస్తున్నారని వాపో యారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గురించి, రైతుబంధు పథకం, రైతు భీమా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి, రైతులు ఆత్మగౌరంగా తల ఎత్తుకొని బతికేటట్టు చేసారని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఉద్యమం చేపట్టి రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, ఎర్ర లక్ష్మయ్య, జగదీష్ గౌడ్, యశ్వంత్, ప్రవీణ్, కృష్ణ, మల్లేష్, పర్వతాల సతీష్ కుమార్, మల్లయ్య, శ్రీనివాస్ సాగర్, సత్యానా రాయణ, రాజేందర్, కిరణ్, సోమయ్య, కొండల రావు, వినోద్, రాము, రమణారెడ్డి, రవి, రమేష్ రావు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, సాయి, శానప్ప, రాజు, శ్రీహరి, బుజ్జి, మోహన్ చారి, మాధవి రెడ్డి, శైలజ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ ఆర్‌జీకే ఆటో స్టాండ్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

రోహిణి విల్లాస్‌లో విద్యుద్ఘాతం




నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ఎన్టీఆర్ నగర్ ఖిల్లా మైసమ్మ సమీపంలోని రోహిణి విల్లాస్‌లో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. ఇంటి యజమాని డాక్టర్ శ్రీనిధి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ వారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. విల్లాపై అంతస్తులో ఒక్కసారే మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చామన్నారు. నాగోల్ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను అదుపు చేశారని తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో విలువైన వస్తువులు, నగదు కాలిపోయాయని వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి ఘటనా స్థలాన్ని చేరుకున్నారు. తర్వాత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేంద్ర ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని నారాయణ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి లోహితస్య మరణాన్ని నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ విద్యార్థి మరణానికి న్యాయం చేయాలంటూ కోరుతూ మృతుడి బంధువులతో కలిసి నారాయణ స్కూల్ ఎదుట ఆందోళనకు దిగినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల శ్రీకాంత్, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సంపత్, రవికుమార్, వినయ్, శ్రావణ్ కుమార్, మంద అమర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రతిభను వెలికి తీసేందుకే
సీఎం కప్ టోర్నమెంట్



దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలను మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో ఉన్న జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం ఎంపీడీవో శైలజ రెడ్డి ప్రారంభించిచారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను ప్రపంచ స్థాయికి వెలికితీసేందుకే సీఎం కప్- టోర్నమెంట్ నిర్వస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పంచాయతీ స్థాయి క్రీడలు, ఫుట్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్ లాంటి ఆటలు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి టెంటు, భోజన ఏర్పాట్లకు సహకరించిన మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఒత్తుల రఘుపతిని దేప భాస్కర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి, పల్లె బిక్షపతి, నరసింహ, చేపంగి ప్రవీణ్, సాంబయ్య, శ్రీనివాస్ ఎంఈఓ, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలు తొలగించాలని నిరసన

నవతెలంగాణ-ఎల్బీనగర్

పలు డివిజన్లలో జరుగుతున్నటువంటి అక్రమ వ్యాపార సముదాయలను తొలగించాలని, వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి, నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ..జీహెచ్ఎంసీలో టౌన్ ప్లానింగ్ డీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలు డివిజన్లలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ, ఏసీపీలకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. శివగంగ కాలనీలో సర్వేనెంబర్ 66/8లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్నా దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అలాగే పలు డివిజన్లలో బొమ్మల గుడి నుండి వీరన్న గుట్టకు పోయే దారిలో అనేక అక్రమ వ్యాపార సముదాయాలు రేకుల షెడ్డు నిర్మిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

అదే కాకుండా సర్వే నెంబర్ 199/1 లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ఒక ఎకరం 9 గుంటల భూమిని కూడా గతంలో ఫినిషింగ్ చేసినా ఓ బిల్డరు దానిని తొలగించి.. మళ్లీ రోడ్డు నిర్మాణం చేసిన కూడా చూసి చూస్తున్నట్లు అధికారులు మామూలు మత్తులో ఉండిపోయారని ఆరోపించారు. అక్రమ నిర్మాణపైన జోనల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్‌కు అందజేశారు. ఈ ధర్నాలో ఎల్బీనగర్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి బాతరాజు నరసింహ, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఫైమిద, హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు బోయపల్లి రాములు గౌడ్, కందుల సుధాకర్, మర్రి శోభన్, బి. అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సక్రు నాయక్, శాఖా కార్యదర్శులు సరిత, అనిత, సౌజన్య, జ్యోతి, సౌజన్య, నాగరాజు, చెంది వెంకట్, పార్టీ శ్రేణులు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

మాడు మూసుకుపోయిన
చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

ఎండోస్కొపిక్ సూచరెక్టమీ, అనంతరం హెల్మెట్ థెరపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో/ హయత్‌నగర్

మాడు మూసుకుపోయిన చిన్నారికి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఎండోస్కొపిక్ సూచరెక్టమీ, అనంతరం హెల్మెట్ థెరపీ చేశారు. ఇలాంటి అరుదైన కేసును సమయానికి గుర్తించి, ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ఓ చిన్నారికి ప్రాణదానం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరో సర్జన్, మినిమల్ యాక్సెస్ బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జన్ డాక్టర్. ఎస్.రమేష్ వెల్లడించారు. "వరంగల్‌లో 3డీ ప్రింటింగ్ చేసే వ్యక్తికి శిశువు పుట్టిన తర్వాత మూడు నెలల వయసులో ఉండగా సాధారణంగానే పిల్లల వైద్యులకు చూపించారు. కానీ, ఖాళీగా ఉండాల్సిన మాడు ప్రాంతం బాగా గట్టిగా ఉండి, అక్కడ సైతం కపాలం ఏర్పడటాన్ని గుర్తించి.. అందుకు తగిన శస్త్రచికిత్స చేయాలని కామినేని ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఇక్కడ చిన్నారికి అవసరమైన అన్ని రకాల పరీక్షలు చేసిన తర్వాత.. ఎండోస్కొపిక్ విధానంలోనే సూచరెక్టమీ అనే శస్త్రచికిత్స చేశాం. ఈ విధానంలో మూసుకుపోయిన మాడు ప్రాంతాన్ని మళ్లీ తెరిచి, మెదడు తగినంతగా ఎదిగేందుకు కావల్సిన వాతావరణాన్ని కల్పించాం. ఇలాంటి కేసులు చాలా అరుదుగా ఉంటాయి. జన్యుపరమైన కారణాల వల్లే చాలా వరకు ఇలాంటి సమస్య తలెత్తుతుంది. ప్రతి 3 వేల మంది శిశువుల్లో ఒకరికి మాత్రమే ఇలా జరుగుతుంది. ఈ శస్త్రచికిత్స చేసిన తర్వాత హెల్మెట్ థెరపీ కూడా చాలా ముఖ్యం. దాదాపు 12 నుంచి 15 నెలల పాటు ప్రతిరోజూ సుమారు 22-23 గంటలు శిశువుకు ఇది పెట్టి ఉంచాలి. దానివల్ల ఎక్కడ మెదడు ఎక్కువగా పెరగకూడదో అక్కడ నియంత్రించడం, ఎక్కడ ఎదుగుదల అవసరమో అక్కడ ఫ్రీగా ఉంచడం సాధ్యమవుతుంది. ఈ హెల్మెట్ కూడా ఇక్కడ అందుబాటులో ఉండదు. అందుకే ప్రత్యేకంగా బెంగళూరు నుంచి తెప్పించాం. ఇందులోని కనిషన్ అనేక పొరలుగా ఉంటుంది. శిశువు ఎదిగేకొద్దీ మెదడు కూడా ఎదుగుతుంది కాబట్టి.. అందుకు తగినట్టుగా కొన్ని పొరలను తొలగిస్తూ వెళ్తాం. ఇప్పుడు ఈ శిశువు పూర్తి ఆరోగ్యంతో ఉంది. మరికొన్నాళ్ల పాటు ఫాలో అప్ కోసం వస్తూ, హెల్మెట్ మాత్రం తప్పనిసరిగా ధరింపజేస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించాం" అని డాక్టర్ రమేష్ తెలిపారు.

జాటోత్ దుర్గ్యా నాయక్‌కు ఘన నివాళి



నవతెలంగాణ- చంపాపేట్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ జాటోత్ దుర్గ్యా నాయక్ అమరులయ్యారు. ఈ మేరకు మంగళవారం గిరిజన సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. రాముకుమార్, ఎం. బాలునాయక్, మహేష్ , దుర్గే రాములు, సురేష్, మునిలాల్ హలీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి



నవతెలంగాణ - చంపాపేట్

ఉప్పుగూడ అరుంధతి నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ ఐద్వా జిల్లా కార్యదర్శి శశికళ, అధ్యక్షులు లక్ష్మమ్మలు మంగళవారం ఫలక్‌నూమ డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రకరకాల కారణా లు చెబుతూ ఆర్టీసీ వారు ఫలక్‌నూమ డిపో నుంచి గతం లో అరుంధతి నగర్ ఉప్పుగూడకు వచ్చే బస్సును తీసివేయడం దుర్మార్గమై నటువంటి చర్య అని అన్నారు. ఉప్పు గూడ సాయిబాబా నగర్ తదితర ప్రాంతాలలో చాలామంది కార్మికులు (లేబర్) పనులు చేసుకోవడం కోసం నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుం టారని గుర్తుచేశారు. అటువంటి వారికి ఉప్పుగూడ అరుంధతి నగర్ బ్రిడ్జి దగ్గర నుంచి గతంలో బస్సు నడిచేదని, ఈ మధ్యకాలంలో ఆ బస్సును తొలగించడం వలన ఈ బస్తీలలో ఉండే కార్మికులు, విద్యార్థులు, మహిళలు, ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. అరుంధతి నగర్ ఉప్పుగూడ బస్సును పునరుద్ధరించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎల్ కవిత, ఎం జ్యోతి, కే స్వరూప తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో బడంగ్‌పేట్ : మేయర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్‌లోని భీష్మా నగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-హయత్‌నగర్



ఓ మైనర్‌ను ప్రేమ పేరుతో మభ్యపెట్టి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. లైంగిక దాడికి పాల్పడి అమానుషంగా హత్య చేసిన ఘటన 2014లో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సాహెబ్ నగర్‌కు చెందిన నిందితుడు దబ్బుగోటి వెంకటేష్‌ది ప్రకాశం జిల్లా. అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్‌లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి మంగళవారం నిందితుడిని దోషిగా నిర్ధారించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత తెలిపారు. ఈ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష, రూ.13,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు.

సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని డిఎల్ఆర్ఎల్ సాయిబాబా ఆలయం వద్ద సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్‌కు ఇబ్బందులను సృష్టిస్తున్న దుకాణదారులపై, గుడ్స్‌ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటప్ప, ఏఎస్ఐ అలివేలు మాట్లాడుతూ రోడ్లపైన, ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని, అదే విధంగా డీమార్ట్ వివిధ వైన్స్, రెస్టారెంట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమానిపై మోటర్ వెహికల్ యాక్ట్ 129(2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'లగచర్ల రైతన్నలపై అరాచకాలను ఆపాలి'



లగచర్ల రైతులకు సంఘీభావంగా నల్ల షర్ట్స్‌తో నిరసన

నవతెలంగాణ -ఎల్బీనగర్

లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేశారు. దానిలో భాగంగా ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..సహచర ఎమ్మెల్యేలతో కలిసి నల్లరంగు షర్ట్స్, చేతులకు బేడీలు వేసుకుని అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం, ఖాకీ రాజ్యం, దోపిడీ రాజ్యం, లాఠీ రాజ్యం, లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు..బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో లగచర్ల రైతుల అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, కార్పొరేటర్ పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, ముత్యాల కృష్ణ, బీసీ, ఎస్సీ, యూత్ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, పుట్టగల్ల సంతోష్, చిత్రం సాయి, తూఫాన్ రెడ్డి, మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్



రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ అని, ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ హెచ్చరించారు. లగచర్ల రైతులను వేధిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధగోని వెంకటేష్ గౌడ్, ఉద్యమ కారుడు కొండ్రు శ్రీనివాస్, పార్టీ నేతలు నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, న్యాయవాది మంత్రి రవీందర్ రావు, దేవాలయం మాజీ చైర్మెన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, శ్యాం గుప్త, శ్రీకాంత్ గౌడ్, నవీన్ గౌడ్, చిన్నం రమేష్ కురుమ, జయమ్మ, శివ నాయక్, ముచ్చింతల జగన్, గణేష్ నాయక్, మల్లేష్ ముదిరాజ్, దీపక్, శంకర్, నిరంజన్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్

లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఆపాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు జిల్లెలగూడ చౌరస్తాలో లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి చేస్తున్న అరాచకాలు, అణచివేతల నుండి కాపాడాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిద్దాల బీరప్ప, సిద్దాల అంజయ్య, దీప్ లాల్ చౌహన్, బాల్ రాజ్, కో ఆప్షన్ సభ్యులు రజాక్, గోపి తదితరులు పాల్గొన్నారు.



భారీ శబ్దం చేసే సైలెన్సర్ వాడితే చర్యలు

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హయత్‌నగర్

నగరంలో భారీ శబ్దాలు చేసే సైలెన్సర్‌లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుల్లెట్ ద్విచక్ర వాహన దారులు భారీ శబ్దాలు కలిగిన సైలెన్సర్‌లను ఉపయోగించి.. జాతీయ రహదారిపై తోటి వాహనదారులను భయ భ్రాంతులకు గురిచేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను వారికి జరిమానా విధించారు. తర్వాత అక్కడికక్కడే మెకానిక్ సాయంతో ఆ సైలెన్సర్‌ను మార్చివేసి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట అదనపు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికారం ఇవ్వడంలో
ముందున్న పార్టీ బహుజన సమాజ్

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్

నవతెలంగాణ-నాగోల్

బహుజనులకు రాజ్యాధికారం ఇవ్వడంలో ముందున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది బహుజన సమాజ్ పార్టీ అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ జన కళ్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ బీఎస్పీ అధ్యక్షులు సంపత్ వేముగంటి ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్‌లో మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బండారి రవి ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ దాసరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

వృద్ధులకు బెడ్ షీట్లు పంపిణీ




నవతెలంగాణ-సిటీబ్యూరో
సెవెన్ రేస్ ఫౌండర్ డాక్టర్ సారా ఒంటరి మహిళలు, వికలాంగులు, పేద విద్యార్థులు, పేద ప్రజలు, వృద్ధులకు అండగా నిలుస్తున్నారు. ఈ మేరకు నేరెడ్‌మెట్‌లోని శ్రీ కాలనీలో ఉంటున్న వృద్ధులకు బెడ్ షీట్లు, రగ్గులు పంపిణీ చేశారు. పేదలకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో ముందుకు సాగుతానని డాక్టర్ సారా తెలిపారు.

సెయింట్ జోసెఫ్ బెథాని నవజీవన్ విద్యాలయానికి అందుబాటులో ఉంటా : కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ - చర్లపల్లి
సెయింట్ జోసెఫ్ బెథాని నవజీవన్ విద్యాలయానికి అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన టీటూస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పాఠశాలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభుగౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, రాజుగౌడ్, నర్సిరెడ్డి, జ్ఞానప్రకాష్, స్కూల్ వైస్ ప్రిన్సిపల్, యాజమాన్యం పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..



- జిల్లాకు, ప్రత్యేకంగా డాక్టర్ ముజీబ్‌కి ప్రత్యేక అభినందనలు : టీఎన్జీవోస్ కేంద్రం సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్
- బి.స్వామినాథమ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో
విధి నిర్వహణలో భాగంగా నిత్యం పనిఒత్తిడితో ఉండే ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూని యన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో 11వ బి.స్వామినాథమ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) చేతుల మీదుగా గగన్ మహల్ మైదానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, టీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫహీముద్దీన్ ఖురేషి హాజరయ్యారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఎగురవేసి.. ఆట పోటీలు ప్రారంభించారు. అనంతరం మారం జగదీశ్వర్ మాట్లాడుతూ 11వ క్రీడాత్సోవం నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లాకు, ప్రత్యేకంగా డాక్టర్ ముజీబ్‌కి అభినందనలు తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో హైదరాబాద్ జిల్లా ఉద్యోగులు పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అనుమతి ఇచ్చినందుకు ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ చూపించినందుకు కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. రామిరెడ్డి, లెక్చరర్ విద్యాసాగర్, కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సభ్యులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బొల్లిగిద్ద శంకర్, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, నాలుగో తరగతి కేంద్రం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, సభ్యులు ఖాదర్ బిన్ హసన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, జహంగీర్ పాషా, ముహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, మోహన్,అధికారి వెంకట్ రెడ్డి, 40 యూనిట్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో కమర్షియల్ టాక్స్ జట్టు పెన్షన్ పేమెంట్ జట్టుపై డెంటల్ కాలేజ్ జట్టు చీఫ్ ప్లానింగ్ ఆఫీస్ జట్టుపై, అగ్రికల్చర్ యూనివర్సిటీ జట్టుపై ఐటీఐ విజయం సాధించారు.



చెరువుల వద్ద తక్షణ చర్యలు..

నవతెలంగాణ - చర్లపల్లి
నాచారంలో పలు సమస్యలను జోనల్ కమిషనర్ స్వయంగా పర్యటించి తెలుసుకొని అక్కడకక్కడే అధికారులకు సమస్యలపై పరిష్కార దిశగా ప్రతిపాద నలను సూచించారు. మంగళవారం నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో నుండి గుర్రపు డెక్క తొలగింపు పనులు పూర్తయినా కొంత గుర్రపు డెక్క మిగలడంతో, దోమల సమస్య పునరావృతం అవుతున్న సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తీసుకొచ్చారు. చెరువు ఈశాన్య భాగంలో ఇందిరానగర్ వైపు చెరువు కట్టపై వాకర్స్‌కు వాకింగ్ చేసుకునేందుకు, వీలు లేకుండా పిచ్చి మొక్కలు, చెత్త, గుర్రపు డెక్క చెరువు కట్టపై ఉండటం, వాకర్స్‌కు తీవ్ర ఇబ్బందుల దృష్టిని, చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, వాకర్స్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. కమిషనర్ ప్రత్యక్షంగా చెరువు కట్ట పై కొద్ది దూరం వెళ్లి చూసి, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు, అధికారులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. చెరువు కట్టపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించి, చెరువు కట్టపై పనిచేయని వీధి దీపాలను తక్షణమే రిపేర్ చేయించాలన్నారు. అనంతరం నాచారం ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఉన్న ఓపెన్ నాలా పూర్తిగా పూడిక ఏర్పడి, చిన్న వర్షం వచ్చిన హాస్పిటల్‌లో నుండి నీళ్లు బయటికి రాకుండా, హాస్పిటల్ సెల్లార్‌లో ఉన్న జనరేటర్‌లోకి నీళ్లు వెళుతున్నాయని, రామ్ రెడ్డి నగర్ నుండి వచ్చే వర్షపు నీరు కూడా నిలిచి ఉంటుందని జోనల్ కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ తీసుకెళ్లారు. సమస్యను విన్న జోనల్ కమిషనర్ తక్షణమే పూడికతీత పనులు ప్రారంభించాల ని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణమోహన్, టీపీఎస్ రామచందర్, ఏఈ కీర్తి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

SHOW-CAUSE NOTICE

In the Court of the Hon'ble II-Addl' Senior Civil Judge : Medchal-Malkajgiri District :: At Kushaiguda.
O. S. No. 405 of 2024

Between :
Smt Narmada Patel & 3-Others ... Plaintiffs
-And-
1) The Tahsildar-MRO, Keesara &
2) All Concerned ... Defendants

To : (Defdt'-2) **All concerned**

Please take Notice the above-named **Plaintiffs** filed the above **'SUIT'** claiming as Sri **Dilsukh Patel** S/o.Late Arjun Patel **R/o.New H.No.9-888/S1, 2nd Floor, SV Nagar, Nagaram,** Medchal-Malkajgiri Dist' TS ... as **died on 17-08-2023** leaving Only the Plaintiffs-1 to 4 as **'Legal-Heirs'** and left the below-mentioned **'Schedule- A and B' Properties** so praying the Hon'ble Court **"to declare Only them as 'Legal Heirs'** to the Deceased **DILSUKH PATEL** and to succeed to the following :

:: **'Schedule-A Property'** ::

All that the **Southern-Shutter/Unit No.G2** now bearing **New H.No.9-888/G2** with **765-Sq.Ft' Built-up Area** (in ***Ground Floor of Kusuma Heights***) and bounded by on **East** : Open to Sky, **West** : Corridor & Main Road, **North** : Neighbour's Shutter Unit G-1, **South** : Neighbour's Open Place ***and***

:: **'Schedule-B Property'** ::

All that the whole **'Residential Portion'** with **New** H.No.9-888/S1 in ***2nd-Floor*** having Total **1530-Sq.Ft' Built-up Area** (Incl' Common areas) One Car-Parking with Un-divided Share of 73.00 Sq.Yds Land and Plus attached 'Pent House' on the Terrace of **'Kusuma Heights Bldg'** abutting to Kushaiguda-Nagaram Road, **SV Nagar'**, Nagaram(V), **Keesara (M), Medchal-Malkajgiri Dist' TS** and bounded by on ***East*** : Open to Sky, ***West*** : Stair Case & Kushaiguda-Nagaram Main Road, **North** : Open to Sky and **South** : Open to Sky.

You 'General Public' If got any Claims/Objections with regard to the Relief claimed by the Plaintiffs and/or in respect of the 'A & B Schedules' ... are directed to appear before the Hon'ble Court of II-Addl' Senior Civil Judge, Medchal-Malkajgiri Dist' at Kushaiguda on 31-12-2024 at 10-30 am in Person/through duly instructed Pleader to show-cause (with 'Documentary Evidence' if any) as to why the 'Plaintiffs prayed Relief' should not be granted. If No-Objections/Claims are made as such, the matter will be heard and decided Ex-Parte as per Law.

// By order of the Hon'ble Court //

Hyderabad. (Ram Reddy Dandem)
Date : 17-12-2024. Advocate / Counsel for the Plaintiffs
(M) 9848 72 72 32

IN THE COURT OF THE SENIOUR CIVIL JUDGE AT:KALWAKURTHY AS NO. 05 OF 2024

BETWEEN:
K.Biksham Naik ---Appellant/Plaintiff
And
Korra Chitti and another ----Respondents/Defendants

To,
1.Korra Chitti W/o Korra Munilal, Age: 38 Yrs, Occ:Agril R/o Plot No. 54, Tarakarama Banjara Colony, Hayathnagar, Ranga Reddy District.
2.Katravath @Karamtoti Gopya S/o Nanau, Age:61 Yrs, Occ:Agril R/o 2-3647/B/229, Premnagar, Amberpet, Hyderabad.

WHEREAS the above named Appellant/plaintiff has filed the above appeal against you for the Judgment and Decree Dated 19-07-2024 in OS No. 19 of 024 on file of of Juniour Civil Judge Kalwakurthy, in the suit schedule land. The said appeal stands posted on 20-12-2024 for your appearance and your are here by directed to appear before the above court by 10:30 A.M at Senior Civil Judge At: Kalwakurthy on the said date in person or through advocate otherwise the matter will be decided Ex- parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for the petitioners/Plaintiffs
C.Krishnaiah
Advocate
Kalwakurthy
S.Mallesh
Advocate
Kalwakurthy
9440722020

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT: AMANGAL O.S.NO. 108 OF 2023

Between:
Lal Mohammed ....Plaintiff
AND
Md. Jalal and others ....Defendants

To,
Mohammed Riyazoddin S/o Late Kashim, Age 49 years, Occ: Private Employee, R/o H.No. 4-RC/886, Marthandnagar, Colony, New Hafeezpet, Thirumalagiri, Hyderabad.

Whereas, The above named Petitioner/plaintiff has filed the above petition against you and others to restrain you from alienating the suit schedule land. The said petition stands posted to on 23-12-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10.30 A.M. on the said date in person or through advocate, otherwise the matter will be decided ex-parte on the material available on records.

// BY ORDER OF THE COURT //
Counsel for Plaintiff
A. Venkateshwar Rao
B.Sc., B.L.
Advocate
1-71/A, Near S.B.I,
Kalwakurthy-509324,
Cell: 9440867579

IN THE COURT OF THE PRL JUNIOUR CIVIL JUDGE AT:KALWAKURTHY OS NO. 90 OF 2021

BETWEEN:
Pagilla Yadamma and (34) others
And
---Petitioners/Plaintiffs
Pagilla Naraiah and (15) others
----Respondents/Defendants

To,
D1. Pagilla NaraiahS/o Late Pedda Venkat Ramulu, Age:62 yrs, Occ:Agril
D2. Pagilla Lingaiah S/o Late Pedda Venkat Ramulu, Age:61 yrs, Occ:Agril
D3. Pagilla Krishnaiah S/o Late Pedda Venkat Ramulu, Age: 58 yrs, Occ:Agril
D4. Pagilla Kondal S/o Late Pedda Venkat Ramulu, Age: 54 yrs, Occ:Agril
D7.Chinthapally Bhagyamma D/o Bal Ram, age:35 yrs, Occ:Agril
D8. Kotla Srinivas S/o Mallaiah, age: 43 yrs, Occ:agril
D11. Alwala Anjaneyulu S/o Bazaru, Age:40 yrs, Occ:agril
D12. Routh Anandam S/o Naraiah Age:45 yrs, OccAgril
D13. Kesari Bojjamma W/o Mallaiah, Age:60 yrs, Occ:Agril
All R/o Charakonda Village and Mandal, Nagarkarnool District.

WHEREAS the above named petitioners/plaintiffs has filed the above suit against you and others for partition and separate possession in the suit schedule lands Bearing Sy No. 783, anExtentAc.07-00 gts and Sy No. 784 an Extent Ac. 04-04 gts, Total Ac. 11-07 gts situated at Charakonda Village and Mandal, Nagarkarnool District. The said suit stands posted on 11-12-2024 for your appearance and your are here by directed to appear before Juniour Civil Judge court, At: Kalwakurthy between 10:30 A.M on the said date in persons or through advocates otherwise the matter will be decided Ex-parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for the petitioners/Plaintiffs
C.KRISHNAIAH
S.MALLESH
ADVOCATES
KALWAKURTHY
9440722020

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT: AMANGAL I.A. NO. 200 OF 2023 IN O.S.NO. 108 OF 2023

Between:
Lal Mohammed ....Petitioner/Plaintiff
AND
Md. Jalal and others ....Respondents/Defendants

To,
Mohammed Riyazoddin S/o Late Kashim, Age 49 years, Occ: Private Employee, R/o H.No. 4-RC/886, Marthandnagar, Colony, New Hafeezpet, Thirumalagiri, Hyderabad.

Whereas, The above named Petitioner/plaintiff has filed the above petition against you and others to restrain you from alienating the suit schedule land. The said petition stands posted to on 23-12-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10.30 A.M. on the said date in person or through advocate, otherwise the matter will be decided ex-parte on the material available on records.

// BY ORDER OF THE COURT //
Counsel for Petitioner/Plaintiff
A. Venkateshwar Rao
B.Sc., B.L.
Advocate
1-71/A, Near S.B.I,
Kalwakurthy-509324,
Cell: 9440867579

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE, AT: KAMAREDDY I.A.No.78 of 2023 In O.S.No.33 of 2023

Between:
Chidugu Yella Goud ....Plaintiff
AND
Amgoth Mounika & another ...Defendants

To Defendant No.1
Amgoth Mounika W/o Venkatramulu, aged about 38 yrs, Occ: Agril., R/o Machareddy 'X' Road of Machareddy mandal, Kamareddy District, presently residing at Hyderabad.

Take notice that above named plaintiff has file above suit along with I.A against you, in respect of suit schedule property, situated Machareddy (v) & (mdl), Kama reddy (Dist) and sent summons several times to you, but same were returned as un-served.
Hence the Hon'ble Court order to summon through substitute service by publishing in any Daily News Paper.
The above case stands posted on 09.01.2024 at 10.30 am for your appearance before the above court and to answer the claim, failing which you will be set ex-parte and proceed with case in your absence.

//By the order of the Court//
T.DEVARAJ GOUD
J.P.SHRAVAN GOUD
Advocates
Kamareddy.
Cell No: 9951557699

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD L.A.O.P.NO.524 OF 2015

Between :
M.SAMBASIVA RAO AND OTHERS ...Claimants
AND
THE SPL. DY COLLECTOR,LAO, METRO RAIL PROJECT ,GHMC HYD ...Referring Officer

TO,
1.M.SAMBA SIVA RAO, H.No:8-2-674/1/A/6,Road No:13, Banjara Hills, Hyderabad, Telangana
2.Mrs.M.KIRAN MAYEE, H.No:8-2-674/6/1/A/6,Road No:13, Banjara Hills, Hyderabad, Telangana.
...Claimant No-1 and 2

Please take notice that in pursuant to the reference made u/s.30 of the L.A Act 1894 by the referring officer, the present OP is registered and the same is posted to 27.12.2024 for your appearance ,Therefore, you are hereby called upon to appear before the above said Hon'ble court either in person or through an Advocate on 27.12.2024 at 10.30 AM , Failing which the matter will be decided in your absence as per Law.

"BY ORDER OF THE COURT"
B.JANARDHAN
ADVOCATE
GOVERNMENT PLEADER
CITY CIVIL COURT,
#CC66, Flat No. 502,
Kundanika Residency,
C-Lane, DD Colony, Bagh
Amberpet Hyd-13,
Cell: 9948097474.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL JUDICAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DIST. AT: KUKATPALLY. OS.NO.641 of 2024

Between:
1.Smt.D.Manoranjani w/o late Devraj Sredhar, Aged about 58yrs occ:Housewifet Presently residing at 13-7, No.7, Sri Sri Nagar Huda Parklane Balaji Hills colony Uppal PO M.M.Dist-500039 TG
2.D.Mythreayee alias Mora Myt reayee d/o late sri Devraj Sridhar, 37yrs, Occ.Housewife
3.Devraj Preetham s/o.late Sri Devraj Sridhar, 36yrs, Occ: Pvt.Service.
2 and 3 are presently r/o 1-24-/5 RA-90 Panchavati enclave, Kapra ECIL, RR Dist. 1 to 3 are permanent R/o. LIG Flat No.71/9 II floor, Phase-III, Mpl.No.15-31-2L-71/9, Kukatpally, R.R.Dist
...Plaintiffs
And
1.Tahsildar, Mandal: Kukatpally, M.M.Dist-500072
2.All concerned.
..Defendants.

TO:
All cncerned.
Please take notice that the Plaintiffs abovenamed filed the above suit for Declaration, delcaring the Plaintiffs as legal heirs of deceased Sri Devraj Sridhar, who died intestate on 05.05.2021 in respect of the schedule mentioned property. The said suit is stands posted to 02.01.2025. If any person/s is/are having any manner of right, title or interest in and over schedule mentioned property or any part their of or claiming to be the legal heirs of the said deceased Sri Devraj Sridhar., or having any objection granting the said relief, may appear before the above said court at 10.30 a.m. on thesaid date, either in person or through your Advocate and submit documentary evidence before the said court, failing which, the matter will be heard and decided exparte.
SCHEDULE OF PROPERTY: LIG. NO.71/Flat.No.9, II floor Phase-III, Kukatpally KPHB Colony, Mpl.15-31-2L/71-9, 300.26Sft. together with UDS 25.05Sq.yds, bounded on the North By : Flat No.B71/F. 10LIG, South by: open to Sky, East by:Common Stair case & West by:open to sky

(By orderof the court)
K.Prasad & B.Ramulu
Advocates
H.NO.1-4-135/1, Pragatinagar, Bhongir Yadadri Dist.Bhongir-508116, Cell No. 98488 43100
Counsels for Pltffs.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- XXII ADDL. MM, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL O.S.No. 14 OF 2020

Between:
Seelam Uma Rani & Others ...Plaintiffs
A N D
Podeti Ramesh Kumar and others ...Defendants

To,
D-6: M/s. A.S. Infra and Developers, a partnership Firm, Having its Registered Office at Survey No. 633(P), Ramapally Post, Daira, Keesara Mandal, Medchal Dist., rep. by its Managing Partner K. Anuroop Reddy.
D-7: K. Anuroop Reddy, S/o.K. Laxma Reddy, Aged 34 years, Occ: Business, R/o. 23/P, Gandipet Village, Rajendra Nagar Mandal, R.R.Dist

It is submit that the above suit vide O.S.No. 14 of 2020 filed by the Plaintiffs against you and others for Partition. The Hon'ble Court posted the above Suit on **31-12-2024** for your appearance at 10.30 A.M. If you failed to appear the above matter will be decided as per law.

// By the Order of the Court //
P. RAMCHANDER, Advocate,
F.No.B, Ist Floor, Chiranjeevi Apts., Block-1, West Marredpally, Secunderabad-500026. Cell: 92465 37118
COUNSEL FOR PLAINTIFFS

మహారాజశ్రీ IX వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు, కృష్ణా, మచిలీపట్నం O.S.NO. 9 / 2014

Between :
గుడిశేవ కోదండ రామ విజయ ప్రసాద్ ...వాది
మరియు
గుడిశేవ నూతభాయి మరియు ఇతరులు ...ప్రతివాదులు

6వ ప్రతివాదికి నోటీసు :
చినిమిలి లలిత, భర్త : వేణు గోపాల రావు, తండ్రి: దివంగత ఉమా మహేశ్వరరావు, హిందూ, వయస్సు 43 సంవత్సరాలు, నివాసము : 1-9-354/22, అనిత శ్రీనివాస నిలయం, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి వెంకట ఎన్‌క్లేవ్, వివేక్ రెడ్డి నగర్, కుషాయిగూడ, గ్రేటర్ హైదరాబాద్.

వాది ఉమ్మడి కుటుంబ ఆస్తులు విభజన కోసం మరియు ఇతర ఉపశమనాల కోసం మీపై మరియు ఇతరులపై పైన పేర్కొన్న దావాను దాఖలు చేశారని మరియు గౌరవనీయమైన IX వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు కృష్ణా, మచిలీపట్నం వారు పంపిన సమన్లు అందుకొనక జాప్యము చేయుచున్నందు వలన సదరు కోర్టు వారి అనుజ్ఞ మేరకు ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పైన చెప్పబడిన దావాలో మీకు నోటీసు అమలు నిమిత్తమై ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా మీరు ది : 24-12-2024 న ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావాలని అట్లు హాజరు కానిచో మీ పరోక్షంలో విచారణ జరపబడుతుందని ఇందుమూలముగా కోర్ట్ వారి అనుమతితో మీకు తెలియజేయటమైనది.

వాయిదా తేది : 24-12-2024
Y.V. Siva Subrahmanyam,
Advocate
Machilipatnam.
Ph: 9490069999,
9247999199

IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE: RANGA REDDY COURT: AT: L.B.NAGAR I.A.No.441 of 2023 IN O.S.No.219 of 2010

BETWEEN:
Shaik Baba Jani, ...Petitioner/Plaintiff
AND
1.Papalaland Others ...Respondent/ Defendants

To,
K.Surya Prakash Singh, S/o. Late.Late.Dayanand Singh, Aged: 52 yrs, Occ: Business, R/o.H.No. 12-1-325, Asifnagar, Hyderabad (Proposed Defendant).

Please take notice that the plaintiffs have filed a suit for declaration to declare the Registered Sale Deed bearing Document No.214 of 1990 dated 06-01-1990 as null and void and consequentially direct the Defendant No.27 to cancel the registration of the Sale Deed. Consequentially direct the Defendant No.27 to cancel all the subsequent Documents executed basing upon the Document No. 214 of 1990, and an I.A is filed to implead you as legal heir of the defendant No. 7 Dayanand Singh as defendant no. 30 and the case is posted on 7-01-2025 for your appearance at 10-30 A.M either in person or through your advocate before the Hon'ble III Senior Civil Judge: Ranga Reddy Court: At: L.B Nagar, otherwise the matter will be decided in your absence in accordance with law.

(By the order of the Court) M/s. "K.V.Associates" Advocates,
Flat No. 104, Ashoka Chambers, Opp:New MLA Quarters, Adarshnagar, Hyderabad- 500063
Cell:9848226595

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD O.S.No. 5181 OF 2024

Between:
01. Mr. Kale Chandra Shaker, S/o. Late Kale Narsimha, Aged about: 36 Yrs, Occ: Business,
02. Mr. Kale Bhaskar, S/o. Late Kale Narsimha, Aged about: 33 yrs, Occ: Business,
(Both Residence of H.No. 8-4-367/260, Vinayak Rao Nagar, Borabanda, Hyderabad, TS-500018.) ...Plaintiffs No. 1 & 2
A N D
01. All Concerned
02. The Tahsildar, Khairatabad Mandal, Hyderabad, TS
...Defendants No. 1 & 2

To,
All Concerned whomsoever it may Concern, whereas the plaintiffs have filed the above suit against the defendant No. 1 for declaration to declare themselves as legal heirs of **Late Kale Narsimha, S/o. Late Kale Chandraiaha & Kale Sharada, W/o. Late Kale Narsimha,** who were died on: 03/09/1991 & 26/05/2023 respectively, in respect of any objections from anyone for the declaring the legal heirs of Late Kale Narsimha, S/o. Late Kale Chandraiah & Kale Sharada, W/o. Late Kale Narsimha. Take notice that the above case is posted on: **24/12/2024, at 10.30 A.M.** for appearance of defendants and filing objections or claims, in default the case will be decided ex-parte in accordance with law.

(BY ORDER OF COURT)
GURRAM SRIDHAR,
MUSALI PRAMOD,
Smt. K. SRIJAYA,
Advocates & Legal Consultants,
Office: 2-22-157, (SCB) Flat No. 001, Jagnidhi Building, Margadharshini Colony Near Swamy Narayana Mandir, Rasoolpura, Sec'bad-3. TS.
Cell No. 96762 09696

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD L.A.O.P.NO. 318 OF 2017

Between :
1.Sri Hemendra V Shah.
2.Shah Ansari Saeb Madani.
3.Smt.N.Anadalamma.
...Claimants
AND
THE SPL. DY COLLECTOR,LAO, METRO RAIL PROJECT ,GHMC,HYD ...Referring Officer

TO,
Smt.N.Andalamma W/o N.Narsimha R/o.11-6-192/3/A, Public Garden Road, Nampally,Hyderabad-01
...Claimant No-3

Please take notice that in pursuant to the reference made u/s.30 of the L.A Act 1894 by the referring officer, the present OP is registered and the same is posted to 09.01.2025 for your appearance, Therefore, you are hereby called upon to appear before the above said Hon'ble court either in person or through an Advocate on 09.01.2025 at 10.30 AM , Failing which the matter will be decided in your absence as per Law.

"BY ORDER OF THE COURT"
B.JANARDHAN
ADVOCATE
GOVERNMENT PLEADER
CITY CIVIL COURT,
#CC66, Flat No. 502,
Kundanika Residency,
C-Lane, DD Colony, Bagh
Amberpet Hyd-13,
Cell: 9948097474.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: MAHESHWARAM O.S.No.183 OF 2023

Between:
Chenamoni Parvathamma ...PLAINTIFF
AND
Pittala Anjamma and others ...DEFENDANTS

To
7.KOTLA JAGANMOHAN, S/o. P.Narayana, Aged about 53 years, Occ: Business, R/o.H.No.8-6-100 5, Venkataramana Colony, Hastinapuram, Ranga Reddy Dist

Place take notice that the plaintiff filed the present suit seeking relief to SUIT FOR PARTITION AND SEPARATE POSSESSION AND TO DECLARE THE ALLEGED REGISTERED AGREEMENT OF SALE CUM GENERAL POWER OF ATTORNEY WITH POSSESSION BERAING DOCUMENT AGPA 20635 OF 2018, Dated. 29-10-2018, Sale Deed 21304 of 2018, 06-11-2018, Sale Deed Document No. 21305 of 2018, Dated.05-11-2018, AS NULL AND VOID AND NOT BINDING ON PLAINITFF, in respect of suit schedule property, you are the Defendant No. 7 in the above suit herein. The above case is posted to 31-12-2024 for your appearance.
Therefore your hereby informed to appear before the Hon'ble Junior Civil Judge, R.R.District, At. Maheshwaram son 31-12-2024 at 10.30 A.M, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

"By Order of the Court"
M/SSMORALI GOUD,
ADVOCATE.
H.NO.6-54, Kandukur X Road Village, Kandukur Mandal, R.R.District.9948872977.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANAGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM O.S.No.197 OF 2024

Between:
Gogikar Lalitha ...Plaintiff
AND
All Concerned ...Defendants

To:
D.1.All Concerned.

NOTICE/SUMMONS

Please take notice that the above plaintiff have filed Suit for Declaration of Legal Character against you, and to declare the plaintiff as the legal heir and successor of late Narayanji, declare defendants No.2 and 3 as legal heirs and successors of late Jangoji and declare defendants 4 to 6 as legal heirs and successors of late Kishanji. The case stands posted to 27.12.2024. If any person or persons having any claims, objections, if any, whatsoever, they may appear either in person or through their advocate before the above Hon'ble Court on 27.12.2024 at 10:30 P.M otherwise the matter will be decided basing on the documents available on record. Hence this notice by order of Court.

ASHUTOSH B JOSHI
Advocate

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD. E.A. NO 65 OF 2020 In E.P.NO 100 OF 2015 In O.S.NO 2018 OF 2001

Between:-
R.Cheena ...Petitioner/JDR No.7
And
M/s.Vishnu Chits Private Limited & Others .... Respondents/DHR
M/s. Vishnu Chits Private Limited Office at 1-4, Upper Ground Floor, Liberty Plaza, Basheerbagh, Hyderabad.
Rep. by L. Veeresh
.... Respondents/DHR

To
Please take notice that the above named Petitioner/JDR No.7, I have filed above said E. A. No.65/2020 seeking to refund amount of Rs. 66.000/- recovered by the Respondent No.1/DHR from his salary herein to the credit of the E.P. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 30-12-2024 in at 10.30 A.M. Take notice that in default of your appearance the E.A 65/2020 will be heard and decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
V. SETHU MADHAVA RAO
V. DYUMANI
Advocates,
3-5-873/A-407,Mathrusri Apts., Hyderguda, Hyderabad -29.
Counsel for Petitioner/JDR No.7

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA I.A.No. 302 OF 2024 IN C.M.A.S.R.No.2257 OF 2024

BETWEEN:
SMT.R.RAJYALAXMI ..Petitioner/ Appellant
AND
1.D.Sanjay Kumar & others ...Respondents/Respondents

To,
1.D.Sanjay Kumar, S/o.Sayulu, Aged about 72 years, Occ: Business, R/o.2-3-504/4, Raghunath Nagar, Amberpet, Hyderabad.
2.D.Sanjay Kumar, @ D.Sanjeev Kumar @ Kumar Goud, Aged about 46 Years, Occ:Business.
3.D.Satish Goud, S/o.D.Kumar Goud, aged about 40 years, Occ:Business
4.Kumari D.Varalaxmi, D/o. D.Kumar Goud, aged about 38yrs Occ: Student
5.D.Parmesh Goud, S/o.D.Kumar Goud, Aged about 37 Years, Occ: Business,
6.Kumar D.Sailaja, D/o.D.Kumar Goud, Aged about 35 years, Occ: Student
7.D.Jyothi, W/o.D.Sanjeev Kumar, Aged about 39yrs, Occ:Housewife Sl.No.2 to 7 are R/o.2-3-504/4/1, Raghunath Nagar, Amberpet, Hyderabad.

Please take notice that the above I.A.filed by the Petitioner to condone the delay of 3377 day in filing of the CMA against the Orders passed by the learned Hon'ble II Addl. Senior Civil Judge, R.R. District at L.B. Nagar in I.A.No.142 of 2012 in O.S.N.1444 of 2008. and the above I.A. is posted to 07-01-2025 for your appearance. You are hereby directed to appear either in person or through your pleader with your defence in any, at 10-30 A.M, on the above said date before the Hon'ble Court, failing which the case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. A. SRINIVASA RAO,
P. SWARANA SOUNDHARYA,
K.V.S.S.LAKSHMI,
R.TANISHA, Advocates
Plot No.106, Venkateswara Nagar Colony, Moula Ali,
Hyderabad - 500 040.
Cell No. 9848288436.
Counsel for the Petitioner

CHANGE OF NAME

I, Laxmi, W/o. Ramanand, R/o. H.No. 9-14/2/A, Sri Ram Nagar Colony, behind Uppal Bus Depot, Peerzadiguda, Medipally Mandal, Medchal - Malkajgiri District - 500098, This is to clarify that **Laxmi** W/o. **Ramanand** and **Daduvai Laxmi,** W/o. **Daduvai Ramanand** refer to one and the same person, which is myself for all records purpose.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, AT: L.B. NAGAR, R.R. DISTRICT O.S.No.22 Of 2024

Between:
Smt Patibandla Vaidehi, S/o P.Naga Malleswara Rao, Aged about 47 yrs, occ House Wife, R/o H.No.1-12-9/5,JJ Nagar, Alwal,Secunderabad Presently residing at H.No.9,Manjunathat Layout, Devanahalli,Banglore.
...Plaintiff
And
Sri Mohammed qurram S/o Mohammed Mouzzam, Aged about 45 yrs, Occ Business, R/o H.No.10-3-67/1/2,Near Masjid E Azizia, Asif Nagar, Hyderabad,TS.
...Defendant

Please take notice that in continuation to the earlier publication dated 04/12/24 the above suit is filed for Declaration. The suit is posted on `23.12.2024 for the appearance of the above mentioned defendant either in person or through any advocate at about 10.30Am in the above mentioned court on the above said date or otherwise the matter will be decided on merits With regard to the below mentioned suit schedule property.

SCHEDULE OF PROPERTY

Plot bearing No.81/A, in Block "O" admeasuring 178 Sq.Yards or 148. 81 Sq.M trs, in Survey No.58 to 68 situated abhyudayanagar Colony, Sahebnagar Khurd Village, Hayathnagar Mandal, Ranga Reddy District under L.B.Nagar Municipality, Registration Sub-District Saroonagar, Ranga Reddy District and bounded by:-
NORTH : Plot No. 81/B
SOUTH : Road 33' wide
EAST : Plot No. 80
WEST : Road 30 'wide

//By order of Court//
CH.Ravinder Rao
V.N.Annapurna
H.No.283-1,Prashanthnagar, Vanasthalipuram
Telangana-500070.

PROCLAMATION
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AND ADDITIONAL MACT, AT: BIDAR. ECA No.5/2019.

1.Chitramma W/o late Vaijinath, Aged: 44yrs Occu: House hold.
2.Baswaraj S/o Late Vaijinath, Aged: 30yrs Occupation: Student.
3.Mahananda D/o Late Vaijinath, Aged: 14 yrs Occu: Student.
4.Bhimsha S/o Late Vaijinath, Aged: 70 years Occupation: (Claimant no.3 and 4 are minor and hence claim filed through natural mother claimant no.1 as guardian). ...Claimants
V/s
1.The Managing Director of Bidar Soldar Project Pvt Ltd Bemal kheda Tq Chitguppa Dist Bidar.
2.M/S Kingston Facility Management Service, Plot No.48 3/9 Pha KPHB Colony Kukatpally, Hyderabad-500072.
3.The Manager New India Assurance Company Ltd, Padmakuri. Complex Udgir Road Bidar-585401. ...Respondents.
Sub:Claim petition under sec.10 of E.C Act.

To,
RESPONDENT No. 2
M/S Kingston Facility Management Service, Plot No.483/9 Phase KPHE Colony Kukatpally, Hyderabad-500072.

Take notice that the above named Claimant has filed the above Clane Petition claiming compensation of Rs. 16,00,000/-, for the death of my husband, in the accident, which took place on Bemalkheda Udamnal:i road on 14-10-2018 at about 9 pm in the limits of Bemelkheda Police Station, during the course of employment of Respondent and insured in the name of 2nd Respondent. This court had issued notices to you for your appearance, but they are returned unserved. This court is satisfied with the submission of the Claimant that you are intentionally avoiding the service of notice in the ordinary process. Hence this proclamation-is being published. Therefore, you are hereby called upon to appear in person through pleader, duly authorized, to answer the claim in this court. 11.00 A.M. on 20-01-2025 failing which matter will be determined your absence as per law. Issued by me under my signature and seal of this court on this 16th day of December 2024 at Bidar.

//BY ORDER OF THE COURT//
Chief Ministerial officer
Principal Senior civil Judge & Additional MACT Court at Bidar

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపునకు కృషి



నవతెలంగాణ కల్చరల్

విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలను తిరిగి వెనక్కి వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగు సంఘాల ఉద్యోగుల ఇండ్ల స్థలాల కోసం గోపన్న పల్లి గ్రామంలో అప్పటి ప్రభుత్వం 427 ఎకరాలు కేటాయించిందని పేర్కొన్నారు. కాగా అందులో బీటీఎన్జీవోస్, గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటీ వాటాగా 189 ఎకరాలు వచ్చినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం అన్యాయంగా తమకు కేటాయించిన స్థలాన్ని తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు కనకం కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, సభ్యులు టీ.ఏఎస్.ఆర్.గుప్తా, గోట్ల సూర్యకళ, జయంతి ప్రకాష్ రావు, కే లక్ష్మణరావు, వేణుగోపాలస్వామి, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ గాయని ఆమని సహ గాయకులతో కలసి మధురమైన పాటలు అలాపించారు.

నిరుద్యోగులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన) ఆధ్వర్యంలో పాతబస్తీ రాజన్నబావి ప్రాంతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి అమలుపై ఇంతవరకు నోరు ఇప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకు సిద్ధం కావాలన్నారు. భారత్ దేశంలో ఎక్కువ సభ్యులు సభ్యత్వం ఉన్న సంఘం డీవైఎఫ్ఐ అని, నిరంతరం యూవత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపించాలని పోరాటాలు చేస్తుందన్నారు. ప్రస్తుత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న నిరుద్యోగులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. హైదరాబాద్ పాత నగరం నిరుద్యోగ యువతకు ప్రత్యేక ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగులను, యువతను ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా నాయకులు సమేష్, శ్రీను, మహవీర్, సురేష్ లాఖాన్, రాజేష్, సీఐటీయూ నాయకులు శ్రవణ్ కుమార్, మీనా, కోటయ్య, జంగయ్య, కిషన్, తదితరులున్నారు.

ట్రెజరీ ద్వారా వేతనాలు, పెన్షన్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ కల్చరల్

గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు 010 పద్దుతో ట్రెజరీ ద్వారా జీతాలు పెన్షన్లు చెల్లించాలని కోరుతున్నప్పటికీ గత పాలకులు స్పందించలేదని నూతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమ శివయ్య, కోశాధికారి దాచెపల్లి బుచ్చయ్య తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభలో జరిగిన తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ సంఘం ఎన్నికలలో తిరిగి ఎన్నికైన దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమ శివయ్య, కోశాధికారి బుచ్చయ్యతో కలసి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనీ ఆర్థిక భారం పడనీ అంశాలు చర్చిస్తామని అందుకు సంబంధిత అధికారులు తమకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసేలా సహకారం అందించాలని కోరారు.

అంబేద్కర్ అందరి గురించి ఆలోచించేవారు



- ఎమ్మెల్యే జి. వివేక్ వెంకటస్వామి
- పిక్టోరియల్ బయోగ్రఫీ అంబేద్కర్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

అంబేద్కర్ అందరి గురించి ఆలోచించేవారని ఎమ్మెల్యే జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పిక్టోరియల్ బయోగ్రఫీ అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... అంబేద్కర్ అందరివాడని అయితే కొంతమంది మాత్రం దళిత నాయకుడు అంటూ ప్రచారం చేయడం సరైందికాదన్నారు. అణచివేత ఉన్న చోట అంబేద్కర్ భావాజాలం ఉంటుందన్నారు. ఎంతో ముందుచూపుతోనే రాజ్యాంగాన్ని రచించాడన్నారు. నిరంతరం పేదలకోసం తపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అనగారిన వర్గాల వారికి హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. మన జాతిని కాపాడుకోవాలనే సంకల్పంతోటి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అరుణోదయ సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ.. ఎవరైతే పీడితులుగా కొనసాగుతున్నారో వారందరు ఏకతాటపైకి రావాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణీయ భావాజాలని వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. పీపుల్స్ ఎడ్యూకేషన్ ట్రస్ట్ చైర్మన్ సీహెచ్ బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి, ఏసీఈ ఇంజనీరింగ్ అకాడమీ చైర్మన్ వై.వి.గోపాల కృష్ణమూర్తి, ఆర్పీఐ అధ్యక్షులు బి.మహేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్, రచయిత దుర్గం సుబ్బారావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, పబ్లిక్ ప్రసీక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం కవిత్వానికి ప్రాణం వంటిది



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మారుతున్న కాలానికి అనుగుణంగా సమకాలీన జీవితాన్ని సరైన దృక్పథం నుంచి చిత్రించిందే మంచి కవిత్వం అవుతుందని వక్తలు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వచన కవిత్వ అధ్యయన శిబిరంలో ప్రముఖ కవులు, విమర్శకులు తమ ప్రసంగాల్లో యువత కవిత్వం వైపు మళ్లాలని సూచించారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ తరాలు మారుతున్న కొద్ది కవి మార్గం కూడా మారాలని, కవిత్వాన్ని అనుభవాల నుంచి నేర్చుకోవాలని సూచించారు. సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి ప్రధానోపన్యాసం చేస్తూ జానపద కళారూపాల్లో కూడా కవిత్వం ఉంటుందని అంటూ ఒగ్గు కథ లోని కొన్ని పంక్తులను ఉదాహరించారు. అధ్యయనం లేకుండా కవిత్వానికి పరిపూర్ణత లేదని, కవికి ఉత్సాహం, తీసుకున్న అంశంపై అంకితభావం చాలా ముఖ్యమన్నారు. పాత మార్గంలో కాకుండా నూతన మార్గం చూపేదే నిజమైన కవిత్వమని వివరించారు. డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు మాట్లాడుతూ కవిత్వానికి ప్రేరణ, సాధన చాలా ముఖ్యమని చెప్పారు. భారతీయ సాహిత్యంలో ఆదికవి వాల్మీకి శోకం నుంచి శ్లోకాన్ని సృష్టించారన్నారు. ప్రముఖ కవి డాక్టర్ యాకూబ్ మాట్లాడుతూ కవిత్వానికి భాష చాలా ముఖ్యమని, భాష వల్లే కవిత్వానికి అస్తిత్వం వస్తుందని తెలిపారు. వడకట్టిన పదాల సమాహారమే కవిత్వమని పేర్కొన్నారు. డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ కవిత్వానికి దృక్పథం లేకపోతే చీకటిలో వేసిన బాణం అవుతుందన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేశారు. కవి డాక్టర్ మల్లెగోడ గంగాప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. చిత్తూరు, ఖమ్మం సహా తెలంగాణ లోని అనేక జిల్లాల నుంచి ఈ శిబిరంలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

'జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కుంద స్వామి లేన్, కోఠిలోని "బీసీ సాధికార సంస్థ' భవనంలో 'తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం' పక్షాన తులసి సత్యనారాయణ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని హనుమాన్ టెక్డిలోని బీసీ సాధికారత భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రెటరి జనరల్ డి. సుధాకర్, ఆత్మీయ అతిధులుగా పాశం యాదగిరి, ప్రముఖ పాత్రికేయులు, కవి, రచయిత, విమర్శకులు, జాతీయ నాయకులు రాజేంద్రబాబు, సూర్యనారాయణ, శుభాకర్‌రావు హాజరై పెన్షనర్లందరికి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ పెన్షనర్లకు సంఘం పక్షాన వారి సేలకు గుర్తింపుగా అతిధుల చేతులమీదుగా సన్మానం నిర్వహించారు. పెన్షరన్లకు డి.ఎస్. నకారా చేసిన సేవలు కొనియాడారు. పాశం యాదగిరి మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లు సమాజానికి వారి అనుభవాలను పంచుతూ యువతకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. డి. సుధాగర్ జాతీయ స్థాయిలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురిం చి వివరించారు. శుభాకర్‌రావు , సూర్యనారాయణ రాష్ట్రంలో పెన్షనర్ల స్థితిగతులు, తాము చేసిన ప్రాతినిధ్యం, ఉద్యమ కార్యక్రమాల గురించి వివరించారు. సన్మాన గ్రహీతలలో ముఖ్యంగా ముకుందరావు, ఆది అరుణోదయ నరహరి, డాక్టర్ అనురాధ, సుమతి, కృష్ణ, పద్మనాభస్వామి మొదలగు వివిధ కేటగిరీలు, వివిధ జిల్లాల పెన్షనర్లున్నారు. ఈ సమ్మేళనంలో ప్రధాన కార్యదర్శి పెద్ది రమేష్, చిదంబరమూర్తి, రాజేందర్, రామయ్య, ఝుపర్ అలి, బాలరాజ్, పెన్షనర్లు మొదలగు కారర్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పార్కింగ్ చేసిన వాహనాన్ని దొంగిలించిన వ్యక్తి అరెస్ట్..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన వ్యక్తిని అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యూయేల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్ ఎన్ రెడ్డి మీర్పేట్ కు చెందిన వాకముల్ల మలక్ పేట్ మెట్రోస్టేషన్ వద్ద ఏఎస్‌వోగా పని చేస్తున్నాడు. కాగా అక్టోబర్ 29న నాంపల్లి అసెంబ్లీ ఎదురుగా ఉన్న పిల్లర్ నెంబర్ 1252 సమీపంలో తన రాయల్ ఎన్ ఫీల్డ్, గన్ మెటల్ గ్రే కలర్ ద్విచక్ర వాహనాన్ని (ఏపీ 30 ఏక్యూ 6851) పార్క్ చేసి విధులకు వెళ్లాడు. కొన్ని రోజుల తర్వాత తిరిగి తన వాహనాన్ని తీసుకునేందుకు పార్కు చేసిన స్థలానికి వచ్చాడు. అక్కడ తన వాహనం కనిపించకపోవడంతో చుట్టు ప్రక్కల ప్రాంతంలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో అబిడ్స్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కె.నరసింహ ఆధ్వర్యంలో ఎన్. గౌరేందర్ నేతృత్వంలోని 'క్రైమ్ టీమ్' బృందాన్ని ఏర్పాటు చేశారు. అబిడ్స్‌లోని జీపీఓ వద్ద మహమ్మద్ ఖలీద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుడి పై గతంలోనే పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు వారు పోలీసులు వెల్లడించారు.



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేఅభ్యర్థి స్థానిక కార్పొరేటర్ పి,విజయారెడ్డి మామ గజ్జెల రాఘవ రెడ్డి ఇటీవల మరణించడంతో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, వారి నివాసానికి వెళ్లి రాఘవ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.

ఎల్లమ్మ, నాగదేవత ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ ఎల్లమ్మ నాగదేవత ఆలయ ధర్మకర్త మేకల నాగేష్ ప్రచురించిన నూతన సంవత్సర ఆలయ క్యాలెండర్‌ను మంగళవారం బొమ్మలరామారంలోని శ్రీ స్వామి రామానంద ప్రభుజి తన ఆశ్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలను సుఖశాంతులతో ఉండే విధంగా చూడాలని వేడుకుంటున్న అన్నారు.

విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట పరిధిలోని డాలర్ మెడోస్ నివాసితులకు ఈ వైపుకు దారి లేదంటూ వెళ్లే రహదారిలో విద్యుత్ శాఖ అధికారులు ఇటీవల రోడ్డు అడ్డంగా జేసీబీతో తవ్వి కాలనీ వాసులకు ఆటంకం కలిగించారు. అందుచేత విద్యుత్ శాఖ అధికారులకు వ్యతిరేకంగా కాలనీ వాసులు మంగళవారం నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 17 ఏండ్ల క్రితం గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి రోడ్డును కేటాయించారన్నారు. గేటెడ్ కమ్యూనిటీ రూపంలో 257 విల్లాలు తామందరం నిర్మించుకున్నామని, ఇప్పటికే 500 మందికి పైగా నివాసం వుంటున్నామని గవర్నమెంట్ వేసిన రోడ్డును విద్యుత్ అధికారాలు రెండు రోజుల క్రితం ధ్వంసం చేశారన్నారు. 2016లో అదే భూమిని విద్యుత్ శాఖకు కేటాయించారని, ఎనిమిది ఎకరాల మధ్యలో నుండి రోడ్డు ఉండడంతో విద్యుత్ శాఖ కాలనీవాసుల మధ్య రోడ్డు కోసం ఒప్పందం కుదిరిందన్నారు. విల్లాలలోకి వెళ్ళే దారిని విద్యుత్ శాఖ అధికారులు ఆక్రమించి తమకు ప్రత్యామ్నాయం చూపకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 2017లో కోర్టును ఆశ్రయించామని కోర్టు విచారణలో ఉండగా విద్యుత్ శాఖ అధికారులు ఏకపక్షంగా రోడ్డును ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కలెక్టర్, రెవెన్యూ, దుండిగల్ మున్సిపల్ కమీసనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. ప్రత్యామ్నాయం చూపేంత వరకు ఆందోళన విరమించేది లేదని వెల్లడించారు. కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలు, ఏపీటీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు మంగళవారం ఎస్-ఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా ఎన్‌డిఏ కూటమి మీద వారు ఇచ్చిన హామీలు మీద ఒకటి నెరవేర్చలేరని ప్రజల్లోకి తీసుకెళ్లి చెప్పేదే చేస్తాం చేసేదే చెప్తాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. షర్మిలమ్మ వైయస్సార్ అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వం ఏర్పడేలాగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీసీ కాసరగడ్డ నాగార్జున, కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేపీహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మ, రామకృష్ణారెడ్డి, బాబురావు గిరి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'లగచర్ల బాధితులను విడిచిపెట్టాలి'


కూకట్‌పల్లి


ఎర్రబెల్లి సతీష్ రావు



కొలుకుల జగన్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

లగచర్ల బాధితులను విడిపించుమని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించమని, కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన కూకట్ పల్లి కార్పొరేటర్లు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్ళలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసి నిరంకుశమైన పాలనను కొనసాగిస్తున్నది. క్రాంగెస్ ప్రభుత్వం నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలతో లగచర్ల రైతులు జైళ్ళలో మగ్గుతుండగా, రాష్ట్ర ప్రజానికం సమస్యలతో సతమతం అవుతున్నారు. రాష్ట్ర ప్రగతిని ఆధోగతి పాలు చేస్తూ, బుద్ధి హీనమైన నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న, కాంగ్రెస్ పభుత్వానికి దైవ సమానులైన తమరుమంచి బుద్ధిని ప్రసాదించగలరని ప్రార్థిస్తున్నాము అంటూ.. కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్లు వినతి పత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు రైతన్నలపై నమోదు చేసిన, అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ పాలకుల అసమర్ధతవల్ల రాష్ట్రంలోని అన్ని రంగాలు కుదేలై, బీద, బిక్కి బడుగు బలహీన వర్గాల ప్రజలు నిత్యం ఇక్కట్ల పాలవుతున్నారని పేర్కొన్నారు. దేశంలోని ప్రజలకు సమానత్వాన్ని, సౌభాతృత్వాన్ని ప్రసాదించి, దేశానికి దిక్సూచిగా నిలిచిన పవిత్ర గ్రంథం రాజ్యాంగం సాక్షిగా లగచర్ల రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నామంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారుల అర్థం చేసుకొని లగచర్ల రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

భూములు కాపాడుకుంటున్న రైతులను అక్రమ అరెస్టులు చేస్తారా అని ప్రశ్నిస్తూ.. లగచర్ల రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దారుణమని, ప్రభుత్వం వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. మహంకాళి నగర్ కూడలిలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీలో లగచర్ల రైతుల గురించి మాట్లాడే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో లగచర్ల రైతులను విడుదల చేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, సీనియర్ నాయకులు రాములు గౌడ్, రామస్వామి, సాయి గౌడ్ సురభి రమేష్‌రావు, నాగేశ్వరరావు, జనార్ధన్ రావు, నాగేశ్వరరావు, కర్ణాటక రాజు, శ్రీధర్, రాజు, బలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలును మోసం చేస్తే పుట్టగతులుండవ్ : కార్పొరేటర్ కొలుకుల జగన్

జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రజలను మోసం చేయడంతో పాటు అవినీతి, అరాచకాలుతో పాలిస్తున్న రేవంత్ సర్కార్‌కు పుట్టగతులుండవని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు లగచెర్ల రైతుల అరెస్టులను నిరసిస్తూ మంగళవారం జగద్గిరిగుట్ట బస్టాప్‌లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలుచేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. అధికారమదంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఏడాది పాలనలో అభివృద్ధి కంటే రాష్ట్రంలో అవినీతే రాజ్యమేలుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందుతున్నారు. సీఎం.రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచెర్ల రైతులను కాపాడలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

వీఆర్ఓ పోస్టులను రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింప చేసి భర్తీ చేయాలి

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణలో గత ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తం అనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఓయూ జేఏసీ చైర్మెన్ బండ్ర హరీష్ తెలిపారు. భర్తీ చేయబోయే 12,769 వి ఆర్ ఓ ఉద్యోగాలను ఒక కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటిస్తూ, భర్తీ చేయాలని సూచించారు. అలాకాకుండా పాత ఉద్యోగుల తోనే వ్యవస్థ పునరుద్ధరణ చేస్తాం అంటే నిరుద్యోగులు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మంగళవారం ఓయూలో డా.బి.ఆర్. అంబేద్కర్ లైబ్రరీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- **ఆటో డ్రైవర్ల డిమాండ్**

నవతెలంగాణ-ఓయూ

ఆటో డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో పద్మారావు నగర్ లోని వివేకానంద స్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లు మంగళవారం ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసనను చేపట్టరు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు శంకర్ యాదవ్,బల్ది వేణు,కొమ్మిరెల్లి బాబు మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక నెలలుగా ఆటో రంగం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అనేక రూపాలలో పోరాటాలు కొనసాగిస్తున్నప్పటికీ గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నాటి ప్రభుత్వం ఓలా ఉబర్ రాపిడి కంపెనీలను తీసుకువచ్చి ఆటో డ్రైవర్ల కడుపు కొడితే, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీలో సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఆటో మీటర్ చార్జీలను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకొచ్చి సంవత్సరం అవుతున్నా చేస్తాం చూస్తాం అంటూ చర్చల పేరుతో కాలయాపన చేయడం తగదని హెచ్చరించారు. ఇప్పటికే చాలామంది ఆటో కార్మికులు ఆటోలు నడవక ఫైనాన్స్ , పిల్లల ఫీజు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడడం జరిగింది. ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే ఆటో రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అతి త్వరలోనే సికింద్రాబాద్ ఏరియాలో ఆటో కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జోగురాములు ,కిషోర్, కే శ్రీనివాస్ ,లక్ష్మణ్, ఎస్. ఏ వీరస్వామి ,సురేష్ ,రవి లక్ష్మణ్ ,కృష్ణ ,రాము, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి తుంగ బాలు వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ "లా కళాశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. సీఎం నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని.. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు కల్పించి అక్కడి ప్రజలను ముప్పు తిప్పలు పెడతా ఉన్నదన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం, హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కమిషన్ మాజీ మెంబర్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదరాజు చందు, జంగయ్య, రాజేష్ నాయక్, కాటం శివకుమార్, బొల్లు నాగరాజు, మిథున్ రామకష్ణ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్‌పై బీఆర్ఎస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సిగ్గు చేటు

నవతెలంగాణ-ఓయూ



ఒక బీసీ పీసీసీ అధ్యక్షుడు అయితే బీఆర్ఎస్ అధినాయకత్వం ఓర్వలేక పోతున్నదనిబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను బీఆర్ఎస్ నాయకులు చిన్న చూపుగా, హేళనగా మాట్లాడడం చాలా సిగ్గు చేటన్నారు. దొరల మోచేతి నీళ్లకు అలవాటు పడి ఒక బీసీ పీసీసీ అధ్యక్షుడు అయితే జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధినాయత్వం మహేశ్ కుమార్ గౌడ్ దమ్మును, కమిట్ మెంట్ ను చూసి రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు అప్పగించిందని అన్నారు.

షర్మిల పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఓయూ



ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలకు కెఎస్. శిల్పాచారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతాఫల్మండి అమన్ వేదిక హెూం ఫర్ గర్ల్స్, మెడిబావి అనాథ శరణాలయంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. షర్మిలమ్మ నిండు నూరేండ్లు ఆయురారోగ్యలతో ప్రజాక్షేత్రంలో ఎల్లప్పుడూ ఉండి ప్రజల యోగక్షేమల కోసం పోరాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు గీత నాయుడు,మాధవి, నాయకులు సాయి కిరణ్ పాల్గొన్నారు.

టీఎస్ఈఈయూ-327
రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం ఐలేష్

- **డాక్టర్ సంజీవరెడ్డి చేతులమీదుగా**

నియామక పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం-327 రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం ఐలేష్‌ను ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈ.శ్రీధర్ మంగళవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న సార ప్రభాకర్ గౌడ్ పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో నీలం ఐలేష్‌కు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సికింద్రాబాద్ సర్కిల్‌కి చెందిన కె.శ్రీనివాస్ గౌడ్‌ని నియమించినట్టు ఈ.శ్రీధర్ పేర్కొన్నారు.

అమరుల పాట ఆవిష్కరణ

- **సింగర్ శ్యామలక్కను అభినందించిన**

సంస్కృతిక సారథి చైర్మెన్ డా: వెన్నెల గద్దర్

నవతెలంగాణ-కంటోన్మెంట్



సంస్కృతి సంప్రదాయాలను నేటికీ కొనసాగిస్తున్న, కళాకారులను ప్రోత్సహించాలని, సంస్కృతిక శాఖ సారథి చైర్మెన్ డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్ అన్నారు. మంగళవారం . మీసాల రామన్న స్టూడియో ఆధ్వర్యంలో రూపొందించిన వీరుల త్యాగానివో అమరుల రాగానివో పాటల సిడిని ఆవిష్కరించారు అనంతరం ఈ సందర్భంగా సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ... మీసాల రామన్న స్టూడియో ద్వారా ఎంతోమంది, కళాకారులు వారి నైపుణ్యాన్ని తీస్తున్నారని అభినందించారు, మీసాల రామన్న , రచన, గానం శ్యామలక్క శాలువాతో ఘనంగా సన్మానించారు , .

బెడిలేసిన రైతులను బేషరతుగా విడుదల చేయాలి

- **బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

నవతెలంగాణ - బంజారాహిల్స్



ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వంలో బేడి లేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేసి రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం బంజారాహిల్స్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులందరూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విప్లవ కుమార్,మన్నె గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామచందర్, విజయ్,హైమద్ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో రద్దుపై హైకోర్టును ఆశ్రయించిన ఎంపికైన అభ్యర్థులు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

3 జనవరి 2023న నిర్వ హించిన సీడీపీఓ పరీక్షను రద్దు చేస్తు టీజీపీఎస్‌సీ ప్రచురించిన వెబ్‌నోట్ తెలిసిందే. పరీక్ష జరిగి సంవత్సరంనర అయిన తర్వాత ఎంపికైన వారి జాబితా విడుదల చేసిన తర్వాత రద్దు చేస్తున్నట్టు ప్రకటించడంతో తీవ్రంగా నిరుత్సాహ పడిన ఎంపికైన అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గతంలో లీకేజీ కేసు లో పలు పరీక్షలను రద్దు చేసి సీడీపీఓ, ఈఓ, ఎఫ్ఎస్ఓ పరీక్షలను పేపర్ లీక్ లేదు అని రద్దు చెయ్యలేదు, కానీ అప్పటికే సర్టిఫికేట్ వెరిఫికేషన్ అయ్యి 8 నెలలు అయినా ఫైనల్ సెలక్షన్ లిస్ట్ ప్రచురించక పోవటంతో గతం లో కూడా వీరూ కోర్టును ఆశ్రయించారు, ఈ క్రమంలో కోర్టు పేపర్ లీకు అవ్వలేదు అని సిట్ నివేదిక మీరు వీరికి మూడు వారాలలో ఫైనల్ సెలక్షన్ లిస్ట్ ఇచ్చి నియామక ప్రక్రియ ముగించాలి అని కోర్టు 16 నవంబరు 2023 న తీర్పు ఇచ్చింది. ఈ తీర్పునకు అనుగుణంగా టీజీపీఎస్సీ ఫిబ్రవరి 3, 2024న తుది ఎంపిక జాబితా ప్రచురించింది. కానీ అకస్మాత్తుగా లిస్ట్ ను వెబ్‌సైట్ నుంచి వెనక్కి తీసుకుంది. దీనితో కారణం చెప్పకుండా ఆ జాబితాను వెనుకకు తీసుకోవడంతో అభ్యర్థులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. ఇరు వైపులా వాదనలు విన్న కోర్టు తుది తీర్పును వెల్లడించనుంది. సిడిపిఓ సిబిఆర్‌టి మోడ్‌లో నిర్వహించారు, లీకేజీ ఇష్యూలో సిబిఆర్‌టిలో జరిగిన పరీక్షలు ఏవీ రద్దు చేయలేదు. ఇటీవలే ఎఫ్ఎస్ఓ అభ్యర్థులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారు. దాదాపు సంవత్సరము న్యాయ పోరాటం తరువత ప్రకటించినా తుది ఎంపిక జాబితాను వెనుకకు తీసుకోవడం మానసికంగా వారిని వేధిస్తోంది. ఈ మానసిక క్షోభ తమను తీవ్ర ఒత్తిడికి గురిచేసింది అని ఎంపికైన అభ్యర్థులు వెల్లడించారు. 'ఎంతో కష్టపడి సాధించిన తమ ఉద్యోగాలు తమకు ఇవ్వాలి' అని వేడుకుంటూ, కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు.

10
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

ఆన్‌లైన్ యాప్ లో నగదు పోగొట్టుకున్న ప్రభుత్వ ఉద్యోగి..

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎవరు కూడా ఆత్యాశకు పోకండి నగదు పోగొట్టుకోకండి అని సైబర్ క్రైమ్ పోలీసులు పలు రకాలుగా అవగాహన కల్పిస్తున్నా చదువురాని వారి కంటే చదువుకున్న వారే మోసపోతున్నారనడానికి ఈ కేసు ఉదాహరణగా చెప్పవచ్చు. ఆన్‌లైన్ లో లింక్ తెరిచి గుర్తు తెలియని వ్యక్తి కి నగదు పంపి మోసపోయానని గ్రహించి ఎల్ బి నగర్ పోలీసులకు పిర్యాదు చేశాడు ఓ ప్రభుత్వ ఉద్యోగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్ లోని సెంట్రల్ బ్యాంక్ కాలనీ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి విద్యుత్ శాఖ లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గూగుల్ లో గోల్కొండ రిసార్ట్ అని కొట్టగా ఒక గుర్తు తెలియని ఫోన్ నెంబర్ రావడంతో అతనికి ఫోన్ చేసి తనకు ఫంక్షన్ ఏర్పాటు కోసం రిసార్ట్ కావాలని అడిగాడు. మొదటగా రూ.12,250 పంపాలని చెప్పాడు. మరలా కొంత నగదును పంపిస్తే ఫంక్షన్ ముగిశాక మీరు పంపిన నగదు తిరిగి చెల్లిస్తాం అని చెప్పడంతో బాధితుడు మొత్తం రూ. 73,500పంపాడు. డబ్బు తిరిగి రాకపోవడంతో 1930కి కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు పోలీసులు.

కాంగ్రెస్ ఇచ్చిన హామిలను అమలు చేయాలి



- జీవో నెం. 51 సవరించి, జీవో నెం. 60 ప్రకారం కేటగిరి వారీగా వేతనాలు చెల్లించాలి
- మల్టి పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- కార్మిక సంఘాల జే ఏ సీ

నవతెలంగాణ అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి (సీఐటీయూ, - ఏఐటీయూసీ - టీ యూ సీ ఐ, ఐ ఎఫ్ టీ యూ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం ఇందిరా పార్కు వద్ద చేపట్టిన లో ధర్నా లో అబ్దుల్లాపూర్ మెట్ మండలం లోని వివిధ గ్రామాలను చెందిన గ్రామ పంచాయితీ , బిల్ కలెక్టర్ల, కారోబార్స్ హాజర య్యారు. ఈ సందర్భంగా బిల్ కలెక్టర్లు,/కారోబార్ లు ఉప్పు రాములు . కె పెంటయ్య. ఎం ఉపేందర్ . డి.సురేంద్రపాల్, బాలరాజు. పి. యాదగిరి. బి కుమార్. శ్రీశైలం. కె భార్గవ్ . ఏ శ్రావణ్ . పి జంగయ్య లు మాట్లాడుతూ జివో నెం. 60 ప్రకారం వేతనాలు చెల్లించి, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి, స్పెషల్ స్టేటస్, ఫీఎఫ్, ఇఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మొదలగు చట్టబద్ధ సౌకర్యాల కల్పన కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60 వేల మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు, ఆఫీసు బాయ్ లుగా విధి నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు గురి కాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. . 2018 లో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచిందని, వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏ పనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారన్నారు. . మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదని, . దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కులేక రోడ్డున పడ్డాయన్నారు. గడిచిన 15 సంవత్సరాల కాలంలో గ్రామ పంచాయతీల విస్తీర్ణంతో పాటు గ్రామాలలో పారిశుధ్య అవసరాలు పెరగడంతో సుమారుగా 13,500 మందిని అదనంగా నియమించారు.కానీ నియమించిన కార్మికుల పేర్లను ఆన్ లైన్ లో నమోదుచేయకపోగా తమ గత వేతనాల కంటే తక్కువ చెల్లిస్తున్నారని వాపోయారు.సీనియర్ కార్మికుల వేతనాలను కొత్తగా నియమించిన కార్మికులకు కలిపి పంపిణీ చేయడంతో జీతాలు తక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలాన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.



అర్హతల ప్రకారం పదోన్నతులు కల్పించాలి

- భారతీయ మజ్దూర్ సంఘ్ దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెకట్రరీ దొరై రాజు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో క్రింది స్థాయి నుంచి సూపరెంటెండెంట్ వరకు వివిధ హెూదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎప్పటికపుడు వారి అర్హతల ప్రకారం పదోన్నతులను కల్పించే పాలసీని వెంటనే పూర్తి చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెకట్రరీ దొరై రాజు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కులోని ఎంటమాలజీ కార్మికులను, చాచా నెహ్రూపార్కులోని యూబీడీ కార్మికులతోపాటు ఖైరతాబాద్‌లోని కంప్యూటర్ ఆపరేటర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జవాన్, హెడ్ జవన్, ఆఫీసు సబార్డినేట్ నుండి రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్ వరకు ఎప్పటికపుడు ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలని కోరారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ పొందిన రోజునే బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. అన్ని రంగాల్లోని కార్మికులకు, ఉద్యోగులకు న్యాయం చేసేందుకు వీలుగా తమ పోరాటాన్ని మరింత ఉద్ధతం చేయనున్నట్లు దొరై రాజు వివరించారు. బీఎంఎస్ కార్మికులు, ఉద్యోగు ప్రయోజనాల పరిరక్షణకు రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. బీఎంఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ తూర్పు రాంరెడ్డి మాట్లాడుతూ రూ.వేల కోట్ల లాభాల బాటలో ఉన్న జీహెచ్ఎంసీని గత పాలకులు అప్పుల ఊబి లోకి నెట్టేశారని, కనీసం రాష్ట్రప్రభుత్వ ఆస్తుల నుంచి రావాల్సిన ప్రాపర్టీ ట్యాక్స్ కూడా రాకపోవటంతో ఖజానా దివాలా తీసిందని ఆరోపించారు. జీవో నెం. 266 ప్రకారం ఉద్యోగుల మెడికల్ లీవ్ పెట్టినట్టైతే 360 రోజుల తరువాత పదవి నుండి తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కమిషనర్ చొరవ తీసుకుని న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టీ.కృష్ణ, ఉపాధ్యక్షులు వి.నాగమణి, అడిషనల్ ప్రధాన కార్యదర్శి రాధాకష్ణ, కార్యదర్శి జి. రూపేష్, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఇన్ ఛార్జి పవన్, జై కిషన్, ఎల్బీ నగర్ జోనల్ అధ్యక్షులు యాదయ్య , ఖైరతాబాద్ జోనల్ అధ్యక్షులు జి. సుదర్శన్, ఖైరతాబాద్ జోనల్ కార్యదర్శి. ఆర్ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు రసూల్ , భారత్ కుమార్, బీఎంఎస్ సిటీ ఉపాధ్యక్షులు భిక్షపతి, కిషన్ ఆధ్వర్యంలో చాచా నెహ్రు పార్క్ లో దొరై రాజు కార్మికులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

ఎస్సీ , ఎస్టీ సెల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ. ఐ.డైసీ

పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు.

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యయనం, ఐక్యత ప్రధాన లక్ష్యంతో నడిచే ఈ సెల్ కు అర్థశాస్త్ర విభాగపు సీనియర్ ప్రొఫెసర్ ఐ. డైసీని వీసీ ప్రొ. కుమార్ దీర్ఘకాలిక విజన్ తో కూడిన ముందుచూపులో భాగంగా నియమించిన విషయం తెలిసిందే. ప్రొఫెసర్ ఐ. డైసి అర్థశాస్త్ర విభాగంలో 2005 సంవత్సరంలో గ్రామీణ మరియు పట్టణ వినియోగ పద్ధతులు మరియు పోలికలు పై పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ అందుకున్నారు. 2007లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమతులై 50 కి పైగా పరిశోధన పత్రాలు అందించారు. పది పీహెచ్డీలను రెండు పిడిఎఫ్ లకు గైడ్‌షిప్ అందించారు. అర్థశాస్త్రి విభాగపు హెచ్ఓడిగా 2020 నుంచి 2022 వరకు పనిచేశారు. తర్వాత అర్థశాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్‌గా 2022 నుంచి 2024 వరకు పనిచేశారు. ఆర్ట్స్ అండ్ సోషల్ సెన్స్ విభాగంలో సీనియర్ దళిత మహిళా ప్రొఫెసర్ గా ఉన్న ఐడైసికి ఈ అవకాశం దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఐ డైసీ మాట్లాడుతూ విద్యా ఉద్యోగ అవకాశాలలో ఎస్సీ ఎస్టీలు మరింత ముందుకు సాగేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని, ఎంతో నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన వీసీ ప్రొ. కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మాజీ డైరెక్టర్ ప్రొ. మంగు నుండి అంబేద్కర్ స్టడీ సెంటర్ లోని ఎస్సీ ఎస్టీ సెల్ ఆఫీస్ లో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఔట నేత ప్రొ. శ్రీనివాస్, ప్రొ. కొండా నాగేశ్వర్, ప్రొ. చలమల వెంకటేష్, ప్రొ. వంశీధర్, ప్రొ. నతానియల్, ప్రొ. ఆమంచి నాగేశ్వర్, ప్రొ. నతనియల్, ప్రొ. నమ్రత, ప్రొ. ఇందిరా, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ ముత్యాలయ్య పాల్గొన్నారు.



లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లిలో మున్సిపల్‌లో పార్టీ మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపాలిటీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాన్ని అంద చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, జనార్దన్ ల ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాన్ని అంద చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏంజాల అర్జున్, సీనియర్ లీడర్ సయ్యద్ అలీఫ్ అలీ,పి.నగేష్, ఎస్.గోపాల్ రెడ్డి, అనూష్ గౌడ్, ఎండి సలీం, అజీమ్ ఖాన్ జలపల్లి మున్సిపాలిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ సయ్యద్ అబ్బాస్ అలీ, ఫైసల్ ఖాన్, సయ్యద్ మహమ్మద్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్



విద్యామంత్రిని నియమించాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యాశాఖకు మంత్రిని నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని విమర్శించారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరారు. విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, ఎస్ అనిల్, ఎమ్ నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు వి వెంకటేష్, రాకేష్, సీతారాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపులకు

- రూ. 1 కోటి జరిమానా, ప్రయాణాలపై నిషేధం : కేంద్రం కొత్త నిబంధనలు



న్యూఢిల్లీ : విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపు నేరాలపై కేంద్రం కొరడా ఝులిపించింది. ఈ నేరాలకు పాల్పడే వారికి రూ. 1 కోటి వరకూ జరిమానా విధించే విధంగా ఎయిర్ క్రాఫ్ట్ (సెక్యూరిటీ) రూల్స్ 2023ను సవరించింది. 'ఎయిర్ కాఫ్ట్, ఏరో డ్రోమ్, పౌరవిమానం యొక్క భద్రత, రక్షణకు హాని కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించడం, వ్యాప్తి చేయడం శిక్షార్హమైనది' పేర్కొంది. సాధారణ ప్రజలు, ప్రయాణీకులు, విమాన సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బందిలో భయాందోళనలు కలిగించడం, పౌర విమాన కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం కూడా శిక్షార్హమైన నేరాలుగా స్పష్టం చేసింది. అలాగే కొత్తగా పొందుపర్చిన నిబంధన 29ఎ ప్రకారం, ఇలాంటి వ్యక్తులకు లేదా సమూహాలకు విమాన ప్రయాణం నిషేధం విధించే అధికారాన్ని డైరెక్టర్ జనరల్‌కు కట్టబెట్టింది. ఈ మేరకు ఈ నెల 16న కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవల కాలంలో విమానాలకు బాంబు బెదిరింపులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 14 వరకూ విమానయాన సంస్థలకు మొత్తంగా 999 నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం అక్టోబర్ నెలలో 666 బెదిరింపులు వచ్చాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఇద్దర్ని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకోగలిగారు. ఇందుకు ఇప్పటి వరకూ ఉన్న నిబంధనలే కారణమని పోలీసులు వివరణ ఇస్తున్నారు.

మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్ యూవీల్లో డాల్బీ అట్మాస్

నవతెలంగాణ - హైదరాబాద్

లీనమయ్యే వినోద అనుభవాల్లో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్ సహకారంతో తన ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసయూవీలు - 'బీఈ 6' మరియు 'ఎక్స్ఈవీ 9ఈ'లో డాల్బీ అట్మాస్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మహీంద్ర ప్రకటించింది. రెండు బ్రాండ్ల మధ్య ఈ సంచలనాత్మక సహకారం సరికొత్త మైలురాయిని నెలకొల్పగా, డాల్బీ అట్మాసన్ను ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసువిలలో అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి భారతీయ వాహన తయారీ సంస్థగా మహీంద్రా నిలిచింది. వినియోగదారులు బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈలో ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్తో అనుసంధానమై ఉన్న గానా ద్వారా తమకు ఇష్టమైన పాటలను డాల్బీ అట్మాస్ లో ఆస్వాదిం చవచ్చు. డాల్బీ అట్మాస్ బీఈ 6, ఎక్స్ ఈవీ 9ఈ పరిమితుల్లో అసమానమైన శ్రవణ అనుభవాన్ని అందిస్తుంది. అదే విధంగా ఆ అనుభవాన్ని సోనిక్ స్టూడియో అనుభవంగా మారుస్తుందని డాల్బీ లేబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్, కమర్షియల్ పార్టనర్షిప్స్- కరణ్ గ్రోవర్ పేర్కొన్నారు.

దుబాయ్ లో పండుగ సీజన్ 2024

నవతెలంగాణ - హైదరాబాద్

శీతాకాలం కోసం ప్రత్యామ్నాయ వండర్ ల్యాండ్ గా ప్రసిద్ధి చెందిన దుబాయ్ ప్రత్యేకమైన పండుగ కార్యక్రమాలతో పాటు అనేక రకాల వసతి మరియు భోజన ఎంపికలను అందిస్తుంది. బహుమతుల కోసం షాపింగ్ చేసినా, ఐకానిక్ ల్యాండ్మార్గాలను అన్వేషించినా, బీచ్ రోజులు గడిపినా లేదా ఎడారి మాయాజాలాన్ని ఆస్వాదించినా, దుబాయ్ లో పండుగ సీజన్ మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. సందర్శకులు ఎండ వాతావరణంతో పాటు వారికి ఇష్టమైన అన్ని పండుగలను ఆస్వాదించవచ్చు. ముఖ్యంగా, దుబాయ్ లోని అనేక హెరీటళ్లు, రెస్టారెంట్లు పండుగ సీజన్లో ప్రత్యేక మెనులను అందిస్తాయి. రోస్ట్ టర్కీలు, మిన్స్ పైస్, యూల్ లాగ్లు, సొగసైన సెట్టింగ్ లో ఇతర సాంప్రదాయ ట్రీట్లతో సహా క్లాసిక్ ఫేవరెట్లతో భోజన ప్రియులను ఆకట్టుకుంటాయి. దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ 30వ ఎడిషన్ 6 డిసెంబర్ 2024 నుండి 12 జనవరి 2025 వరకు జరుగుతుంది. ఈ 38- రోజుల పండుగలో ఇతర ముఖ్యాంశాలు డ్రోన్ ప్రదర్శనలు, బాణసంచా ప్రదర్శనలు, లైట్ ఆర్ట్ ఇన్స్టాలేషన్లు ఎన్నో కనువిందు చేస్తాయి.

విజయవంతంగా సాగిన హెచ్సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్

నవతెలంగాణ - హైదరాబాద్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ 1,266 మంది పురుషులు, 224 మంది మహిళలతో కలిపి 1,500 మందికి పైగా సైక్లిస్టుల ఉత్సాహభరితమైన ఆనందోత్సాహాల మధ్య ఔటర్ రింగ్ రోడ్లో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, భారతీయ సైక్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హై-ఎనర్జీ ఈవెంట్కు హెచ్సీఎల్ గ్రూప్ నుంచి ముఖ్య ప్రతినిధులు, సుందర్ మహాలింగం, అధ్యక్షుడు-స్ట్రాటజీ, హెచ్సీఎల్ గ్రూప్న రజత్ చందోలియా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ స్ట్రాటజీ హెడ్, హెచ్సీఎల్ గ్రూపీ హెచ్సీఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లిబీ హెచ్సీఎల్ టెక్ ఎవిపి శివ ప్రసాద్, హెచ్సీఎల్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దాట్ల, సీఎఫ్ఎస్ఐ డైరెక్టర్ వీఎన్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్నవారు కోకాపేట్ కూడలి నుంచి కొల్లూరు జంక్షన్ వరకు సుందరమైన 23 కిమీ మార్గంలో పలు లూప్లలో సైకిల్ తొక్కారు.

ఎన్ సిఇఆర్ టితో ఫ్లిప్కార్ట్ భాగస్వామ్యం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సిఇఆర్టీ)తో ఒక ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వా మ్యం ద్వారా దేశవ్యాప్తంగా ఎన్సిఇఆర్ ప్రచురణల సరసమైన, సౌకర్యవంతమైన లభ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని విద్యార్థులు, అభ్యాసకులకు ఫ్లిప్కార్ట్ విస్తృతమైన పరిధిపై ఆధారపడి వీటిని అందించడం చేయనున్నారు. ఈ భాగస్వామ్యం కింద, ఫ్లిప్కార్ట్ తన ఆన్లైన్ మార్కెట్ ప్లేస్ ద్వారా ఎన్సిఇఆరి ప్రచురణల విక్రయం, పంపిణీని సులభతరం చేస్తుంది, ఎన్సిఇఆరిచే నియమించబడిన అధీకృత అమ్మకందారుల ద్వారా ఎక్కువ లభ్యతను నిర్ధారిస్తుంది. విద్యకు అవకాశా లను ప్రజాస్వామీకరించడం, దేశవ్యాప్తంగా సమ్మిళిత అభ్యాస అవకాశాలను ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ మిషన్ను సంపూర్ణం చేయడం లక్ష్యంగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) భాగస్వామ్యం చేసుకోంది.

నయా ఉదారవాదాన్ని నిరోధించే సాధనం

బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యం : 20ఏండ్ల అల్బా-టీసీపీ ప్రస్థానం..



బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యంగా అల్బా-టీపీసీ (బొలివారియన్ అలయన్స్ ఫర్ ది పీపుల్స్ ఆఫ్ అవర్ అమెరికా-పీపుల్స్ ట్రేడ్ (టియటీ) ఏర్పడింది. ఇది ప్రజల కోసం వారి ప్రయోజనాల కోసం ఏర్పడిన కూటమి మాత్రమే, అంతేకానీ ఆధిపత్య రాజకీయ, ఆర్థిక సంపన్నుల కోసం ఏర్పడింది కాదని అల్బా-టీసీపీ కార్యదర్శి జార్జి అరెజా వ్యాఖ్యానించారు. మరే అంతర్జాతీయ సంస్థ మాదిరిగా కాకుండా ఈ సంస్థ నిర్దిష్ట కార్యాచరణ ద్వారా తన ప్రధాన లక్ష్యాలను నెరవేరుస్తోంది, విజయాలను సాధిస్తోంది. ప్రజలు, వారి సంక్షేమం ఈ సంస్థ కీలక లక్ష్యంగా వుంది. ప్రపంచంలో మరే కూటమి ఈ రీతిన లేదు. పెట్టుబడిదారీవాదానికి, నయా ఉదారవాదానికి కచ్చితమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనే ఈ కూటమి అని వెనిజులా అధ్యక్షుడు చావెజ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి వుంది.

ఈ ప్రాంతీయ సమగ్ర యంత్రాంగం ఏర్పడి ఇప్పటికి 20ఏళ్లు పూర్తయ్యాయి. "మనందరం సమైక్యంగా వుండాలన్న భావనను అర్థం చేసుకోలేకపోతే ఏ దేశాలైనా అవి ఎంత పెద్దవైనా సరే స్వతంత్రంగా, సంపద్వంతంగా వుండలేవు. బహుళ ధృవ ప్రపంచానికి ఇది చాలా అవశ్యం. లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు కలిపితే అత్యంత శక్తివంతమైన ధృవాల్లో ఒకటిగా వుంటాయి." అని అరెజా వ్యాఖ్యానించారు. అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫైడెల్ కాస్ట్రో, వెనిజులా అధ్యక్షుడు హ్యుగో చావెజ్‌లు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేయడం ద్వారా 2004 డిసెంబరు 14న అల్బా-టిసిపిని క్యూబా రాజధాని హవానాలో ఏర్పాటైంది. పది సభ్య దేశాలు కాగా, నాలుగు దేశాలు ప్రత్యేక అతిథి దేశాలుగా వున్నాయి. ఈ సందర్భంగా అరెజా ఒక సందేశం విడుదల చేశారు. ఈ 20ఏళ్ళ కాలంలో ఈ కూటమిలోని సభ్య దేశాలైన వెనిజులా, బొలీవియా, ఈక్వెడార్, హొండూరస్, నికరాగ్వా, క్యూబాలు సామ్రాజ్యవాద శక్తుల కుట్రలు, కుతంత్రాలకు బలయ్యాయి. సామ్రాజ్యవాద దేశాల ఆంక్షలు, జోక్యందారీ విధానాలతో ఈనాటికీ అనేక ఇక్కట్లు పడుతున్నాయని ఆ సందేశం పేర్కొంది. అల్బా-టిసిపి 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమంలో అరెజా మాట్లాడారు. బహుళ ధృవ ప్రపంచాన్ని మరింత సంఘటితం చేసేందుకు ప్రజలకు ఈ సంస్థ మార్గాన్ని సుగమం చేసిందన్నారు.

మరింత మెరుగైన పంథాను మానవాళి ఎంపిక చేసుకోగలదని అల్బా-టీసీపీ ధృఢంగా విశ్వసిస్తుందని చెప్పారు. మన ప్రజలకు అంతిమ లక్ష్యం బహుళ ధృవ ప్రపంచ ఏర్పాటేనని స్పష్టం చేస్తోందన్నారు. ప్రజల సుఖ సంతోషాల కోసం అవసరమైన రాజకీయ, ఆర్థిక శక్తి సామర్ధ్యాలను మనం సముపార్జించుకోవాల్సి వుందన్నారు. గాజాలో, లెబనాన్‌లో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, ఊచకోతను వెంటనే ఖండించిన అంతర్జాతీయ సంస్థ అల్బా-టీసీపీనే అని అరెజా చెప్పారు.

శాశ్వత అతిథిగా పాలస్తీనా

20ఏళ్ళ ప్రస్థానానికి గుర్తుగా సామాజిక ఉద్యమాలు, రాజకీయ పార్టీలు, దేశాధినేతలందరూ కారకస్‌లో ఈ నెల 154న సమావేశమయ్యారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యామ్నాయ అభివృద్ధి పంథాలను కోరుకుంటున్న దేశాల మధ్య సంఘీభావం ప్రాముఖ్యతను ఈ సమావేశం నొక్కి చెప్పింది. సామ్రాజ్యవాద దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజల మధ్య ఎలాంటి హద్దులు లేని సమైక్యత, సంఘీభావం అవశ్యమని స్పష్టం చేసింది. పాలస్తీనాను కూడా సోదర దేశంగా తమలో చేర్చుకున్నట్లు ప్రస్తుత సమావేశంలో ప్రకటించారు. శాశ్వత అతిథిగా చేర్చారు. ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు. పాలస్తీనియన్ల ఊచకోతను వారు తీవ్రంగా ఖండించారు. అక్రమంగా భూభాగాలను ఇజ్రాయిల్ ఆక్రమించుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా పాలస్తీనా వ్యవహారాల సలహాదారు రియాద్ అల్ మల్కి మాట్లాడుతూ, న్యాయం పక్షాన నిలుచున్న వారిని చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్యానించారు.చివరగా మరింత సమాన అవకాశాలు కల ప్రపంచం కోసం జరిపే పోరాటంలో అల్బా-టీసీపీ చారిత్రక ప్రాధాన్యతను ప్రముఖంగా తెలియచేస్తూ సభ్య దేశాలు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వానికి హామీ కల్పించడం, నాణ్యత గల జీవితాన్ని అందించడం, స్వాతంత్ర్యం, స్వయం నిర్ణయాధికారం, ప్రజల గుర్తింపునకు హామీ కల్పించేందుకు దోహదపడడం అల్బా-టీసీపీ వ్యవస్థాపక లక్ష్యాలని ఆ సంస్థ అధికార వెబ్‌సైట్ పేర్కొంది.



మంచుకురిసే వేళలో.. హిమగడ్డలా జలపాతాలు..

బారాముల్లా: శీతాకాలంలో చలి చంపేస్తోంది. ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువ (మైనస్)డిగ్రీలకు పడిపోతోంది. శ్రీనగర్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 5.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఓ వైపు మంచు..మరోవైపు కాశ్మీర్ లోయలో చలిగాలులు తీవ్రమవుతున్నాయి. జలపాతాలు కాస్త హిమగడ్డల్లా మారిపోతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని టాంగ్‌మార్గ్ వద్ద ఘనీభవించిన డ్రంగ్ జలపాతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. గడ్డకట్టిన జలపాతాలు..ఫౌంటెన్లను చూడటానికి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు.

సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయండి

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి ఎస్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆయా ఐటీడీఏ ప్రాంతాల్లో వివిధ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్ (సీఆర్టీ)లను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ శరత్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రెగ్యులరైజ్ అయ్యేంతవరకు మినిమమ్ బేసిక్ పే ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా రెండు వేల మంది సీఆర్టీలు ఏండ్ల తరబడి పనిచేస్తున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 16 నుంచి నిరవధిక మెరుపు సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి పనికి తగిన వేతనం లభించడం లేదనీ, ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. వారి సేవలకు గాను ప్రభుత్వ, విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ పాల్గొన్నారు

సంఘటిత ఉద్యమాలే సమస్యలను పరిష్కరిస్తాయి

- టాప్ర ఉపాధ్యక్షులు యు.ఆంజనేయులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు సంఘటితంగా ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల సంఘం (టాప్ర) రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఆంజనేయులు అన్నారు. జీఎస్ నకారా సుప్రీం కోర్టులో పెన్షనర్ల సమస్యల విషయంలో చారిత్రాత్మక తీర్పుని సాధించిన రోజు డిసెంబర్ 17ని జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జరుపుతారని చెప్పారు.

పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని టాప్ర రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టాప్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి, నాయకులు నాగేశ్వర్ రావు, ఎంఎన్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, రామచంద్ర, ఎస్ సోమయ్య, ఎం జనార్ధన్ రెడ్డి, సి కమలకుమారి, కృష్ణారావు, జి అశోక్, కృష్ణమోహన్, కొండల్ రావు, రామకృష్ణ, కె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లిబియాలో రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి

ఐక్యరాజ్యసమితి కొత్త ప్రయత్నాలు



లిబియాలోని ఐక్యరాజ్యసమితి మిషన్ సమస్యలను పరిష్కరించడానికి, చాలా కాలంగా ఆలస్యమైన ఎన్నికలను నిర్వహించడానికి కొత్తగా చొరవను తీసుకుంది. దశాబ్దం క్రితం నాటో మద్దతుతో జరిగిన తిరుగుబాటు మాజీ నాయకుడు ముయమ్మర్ గడాఫీని పదవీచ్యుతుడిని చేసినప్పటి నుంచి ఆ ఉత్తర ఆఫ్రికా దేశం పోటీ ప్రభుత్వాల అరాచకంతో ఛిన్నాభిన్నమైంది. ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి, లిబియాకు డిప్యూటీ ప్రత్యేక రాయబారి స్టెఫానీ ఖౌరీ సోమవారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటన చేశారు. "ఎన్నికల చట్రంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి, సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి, లిబియన్లందరికీ ఒకే ప్రభుత్వానికి మార్గం సుగమం చేయడానికి ఐక్యరాజ్యసమితి మిషన్ ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని ఆమె పేర్కొంది. సమయానుకూల లిబియా నిపుణుల కమిటీ నిర్ణయాలు తీసుకోవడానికి సంభాషణల సమూహం కాదని, లిబియా నిర్ణయాధికారులు తదుపరి దశలో పరిగణించవలసిన ఎంపికలను రూపొందించేదని ఖౌరీ స్పష్టం చేశారు. 2011లో గడాఫీ పదవీచ్యుతి, ఉరిశిక్ష తర్వాత లిబియా బలహీనపడింది. ప్రత్యర్థి వర్గాలు ఒకప్పటి సంపన్న దేశంలోని వివిధ ప్రాంతాలను నియంత్రిస్తున్నాయి. ప్రత్యర్థి అధికారులు రాజధాని ట్రిపోలి, తూర్పు నగరం బెంఘాజీలో ఉన్నారు. వారిని ఏకం చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి, కానీ అవన్నీ విఫలమయ్యాయి. అభ్యర్థుల అర్హత, నియమాలపై భిన్నాభిప్రాయాల కారణంగా, ఫలితాలను ధృవీకరించడానికి సంబంధించిన వాటితో సహా, డిసెంబర్ 2021లో జరగాల్సిన ఎన్నికలు చివరి నిమిషంలో రద్దు చేయబడ్డాయి. ప్రధాన మంత్రి అబ్దుల్ హమిద్ అల్- ద్బీబా నేతత్వంలోని తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వం (జీఎన్‌యూ) ఎన్నికలకు సిద్ధం కావడానికి ఐక్యరాజ్యసమితి మద్దతుతో కూడిన ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడింది. లిబియా పార్లమెంట్ ఇకపై తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వ చట్టబద్ధతను గుర్తించదు. కానీ ఎన్నికలు విజయవంతంగా జరిగినప్పుడు మాత్రమే అధికారాన్ని వారసుడికి అప్పగిస్తానని ద్బీబా చెప్పారు.

పరిష్కరించబడని రాజకీయ సమస్యలు, లిబియా జాతీయ ఐక్యత, ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదకారులుగా ఉన్నాయని, చమురు సంపన్న దేశ పరివర్తన నిర్మాణాన్ని బలహీనపరుస్తున్నాయని సోమవారంనాడు ఖౌరీ హెచ్చరించారు. ఇటీవలి వారాల్లో, మిషన్ చొరవలోని ప్రధాన అంశాలను లిబియా, ప్రాంతీయ, అంతర్జాతీయ భాగస్వాములతో చర్చించానని ఆమె జోడించారు. ఆదివారం రాత్రి, లిబియన్లతో రాజకీయ ప్రతిష్టంభనను అధిగమించడానికి తమ ప్రణాళికను వివరించానని ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి చెప్పారు. ఎన్నికలకు దారితీయని ప్రణాళికలను పునరావతం చేసినందుకు లిబియా ప్రజలకు క్షమాపణ చెప్పాలని దీనికి ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితిలో లిబియా శాశ్వత ప్రతినిధి, ట్రిపోలిలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తాహెర్ ఎల్-సోన్నీ భద్రతా మండలి సభ్యులను కోరారు. మిగిలిన విభేదాలను అధిగమించడానికి జాతీయ స్థాయిలో చర్చించటమే ఉత్తమ మార్గమని, తద్వారా మాత్రమే సార్వత్రిక ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ఏకాభిప్రాయాన్ని సాధించగలం అని రాయబారి పేర్కొన్నారు.

మళ్లీ తీవ్రమైన ఢిల్లీ వాయు కాలుష్యం

న్యూఢిల్లీ : మంగళవారం నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ తీవ్రతరమయింది. 400 మార్క్‌ను దాటి 'తీవ్రమైన కేటగిరి'లోకి పడిపోయింది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) గణాంకాల ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటలకు ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) 421గా ఉంది. ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగీర్‌పూర్, అలీపూర్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఎక్యూఐ 400 నుంచి 470గా ఉంది. దీని ప్రకారం ఢిల్లీలో గాలి నాణ్యతను 'వెరీ పూర్' కేటగిరిలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) వర్గీకరించింది. మరోవైపు ఢిల్లీలోని కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

పెళ్లి రోజున వధువులు అందంగా కనిపించేందుకు యాస్మిన్ కరాచీవాలా ఐదు చిట్కాలు

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రతి వధువు తమ పెళ్లి రోజున అందంగా కనిపించాలని కోరుకుంటుంది. దాని కోసం పరితపిస్తుంది. అయితే, పెళ్లి రోజు కోసం చేసే ప్రణాళిక, షాపింగ్ మరియు ఆహ్వానాలు వంటి అంతులేని పనుల మధ్య ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ వంటివి తరచుగా వెనుకబడి పోతుంటాయి. ఫిట్‌నెస్ కోచ్ మరియు పిలాట్స్ నిపుణురాలు యాస్మిన్ కరాచీవాలా, వధువులు ఆత్మవిశ్వాసంతో మరియు ప్రకాశవంతంగా ఉండేందుకు ఈ ఐదు చిట్కాలను అందిస్తున్నారు. కాలిఫోర్నియా బాదంపప్పులను తెలివిగా తినండి: తెలివిగా తినడం అంటే భోజనం మానేయడం లేదా క్రాష్ డైటింగ్ చేయడం కాదు. బదులుగా, అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం కోసం లక్ష్యంగా పెట్టుకోండి. వ్యాయామం కీలకం: వధువు కావడం అంటే నిరంతరం ఎక్కడికో ఒక చోటకు వెళ్తూనే వుంటారు మరియు వ్యాయామం చేయడానికి సమయం లేనట్లు అనిపించవచ్చు. హైడ్రేషన్ అవసరం: వధువులు తరచుగా త్రాగునీటిని పట్టించుకోరు, ముఖ్యంగా శీతాకాలంలో దాహం తక్కువగా ఉన్నప్పుడు! నీరు సరిగా త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శ్వాస మరియు కదలిక ద్వారా ఒత్తిడిని నిర్వహించండి: వివాహ సన్నాహాలు ఒత్తిడికి దారితీయవచ్చు, కానీ దానిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యం. బుద్ధిపూర్వక శ్వాస మరియు తేలికపాటి యోగా వంటి అభ్యాసాలను చేర్చడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది మరియు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది, విశ్రాంతి భావనను ప్రోత్సహిస్తుంది. విశ్రాంతి మరియు పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వండి: కాబోయే వధువుకు సరిగా నిద్ర పట్టదు. విశ్రాంతి అనేది మీ శరీరం కోలుకోవడం, మరమ్మతులు చేసుకోవడం మరియు పునరుజ్జీవనం పొందడానికి అవసరం.

అంతర్జాతీయ గీతా మహోత్సవంతో మధ్యప్రదేశ్ గిన్నిస్ రికార్డ్

నవతెలంగాణ - హైదరాబాద్

సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మికతకు అత్యంత విలువను ఇస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ గీతా మహోత్సవం. భోపాల్లో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకకాలంలో ఒకేసారి ఎక్కువమంది భగవద్గీతను చదవడం ద్వారా గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. భగవద్గీత కాలాతీత బోధనలను ప్రోత్సహించడం, మధ్యప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం అనేది సాధారణం విషయం కాదు. ఎంతోమంది ఆహోరాత్రులు కష్టపడితేనే ఇలాంటి రికార్డులు నెలకొల్పడం సాధ్యం అవుతుంది. ఇక ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన కోసం ఈవెంట్ లు మరియు రికార్డ్-సెట్టింగ్ కార్యక్రమాలకు ప్రఖ్యాత కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నాయకత్వంలో నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 3,721 మంది పాల్గొని భగవద్గీత నుండి శ్లోకాలు పఠించారు.

అందుబాటులోకి కేంబ్రిడ్జ్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ వేదికపై పోటీతత్వానికి అవసరమైన భవిష్యత్తు నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ ఇటీవల తన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ 1-8 తరగతుల విద్యార్థులకు సంపూర్ణ ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందించేలా రూపుదిద్దారు. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ (ఐఎల్) కేంబ్రిడ్జ్ క్లైమేట్ క్వెస్ట్, యంగ్ పయనీర్స్ వంటి ఇతర కేంబ్రిడ్జ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇనిషియేటివ్లలో చేరింది. ఇవి ప్రపంచీకరణకు గురైన విశ్వంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అభ్యాసకులను సన్నద్ధం చేస్తాయి. నూతన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్, జాతీయ (ఎన్సీఆర్ 2022-23), అంతర్జాతీయ (సీఈఎస్ఆర్) ప్రమాణాలను కలిగి ఉంది. ఇది 1-8 తరగతుల విద్యార్థులకు సమ్మిళిత ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ లెర్నింగ్ ప్రయాణాన్ని నమోదు చేస్తుంది. ఇది అభ్యాసం మూల్యాంకనం నుంచి అభ్యాసం కోసం మూల్యాంకనం వైపు దృష్టిని మారుస్తుంది.

టొయోటా కిర్లోస్కర్ ఆధ్వర్యంలో గ్రామీణ కస్టమర్ కనెక్ట్ కార్యక్రమం

నవతెలంగాణ - హైదరాబాద్

కస్టమర్ రీచ్ మరియు కనెక్షన్ను పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాని అధీకృత డీలర్ల సహకారంతో 'తెలంగాణ గ్రామీణ మహోత్సవ్'ను నిర్వహించింది. డిసెంబర్ 13 నుండి 15, 2024 వరకు జరిగిన మూడు రోజుల కార్యక్రమం, తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ ప్రదేశాలలో సౌలభ్యం, యాక్సెసిబిలిటీని నిర్ధారిస్తూ టొయోటా సమగ్రమైన ఉత్పత్తులు, సేవలను వినియోగదారులకు చేరువ చేస్తుంది. హర్ష టొయోటా, కాకతీయ టొయోటా, మోడీ టొయోటా, ఫార్చ్యూన్ టొయోటాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం మహబూబ్నగర్, మహబూబాబాద్, జనగాం, చేవెళ్ల వంటి ప్రముఖ ప్రదేశాలలో జరుగుతోంది. తెలంగాణ గ్రామీణ మహోత్సవ్ వినియోగదారులకు అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్), యూజ్డ్ కార్ సొల్యూషన్లు (కార్ ఎక్స్ఛేంజ్ ఆఫర్లు), వాహనాలతో పాటు రూ 10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందింది.